ప్రజాశక్తి

మంగళవారం 1 జులై 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

ఫీజుల దోపిడీ !

- వ్యాపార కేంద్రాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలు
- యథేచ్ఛగా పుస్తకాలు, యూనిఫాం విక్రయం
- ఇష్టారాజ్యంగా ఫీజులు వసూళ్లు
- పట్టని విద్యా శాఖాధికారులు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యిందంటే చాలు కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బెల్టులు, బూట్లు తదితర కిట్ల పేర్లతో వసూళ్ల దందా మొదలౌతుంది. రకరకాల ఫీజుల పేరుతో ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలను గాలి వదిలేస్తున్నాయి. ఇలా కార్పొరేట్ పాఠశాలలన్నీ వ్యాపార సంస్థలుగా మారిపోయాయి. ఒకవైపు ఫీజులు, మరోవైపు పుస్తకాలు, యూనిఫాం పేర్లతో తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి తమ పాఠశాలలోనే కొనాలని, బయట కొనకూడదని నిబంధనలు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్న పాఠశాలల ఆగడాలను అరికట్టాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం ఇవేమీ పట్టనట్లు వ్యవహరిసున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కృష్ణాజిల్లాలో ప్రస్తుతం 1,92,618 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉండగా వీరిలో కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలల్లోనే 1,18,789 మంది చదువుతున్నారు. ప్రతి పాఠశాలలో తరగతి వారీగా ఫీజుల వివరాలు సూచికతో నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారుల సూచించినప్పటికీ జిల్లా వ్యాప్తంగా ఏ పాఠశాలలోనూ అవి ఏర్పాటు చేయలేదు. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభమై పుస్తకాలు, యూనిఫాం, పుస్తకాల పేరిట వేలకు వేలు వసూలు చేస్తున్నారు. అలాగే పాఠశాల స్థాయిని బట్టి ఫీజుల వసూళ్ల దందా మొదలౌతుంది. ఎల్‌కెజి నుంచి పదవ తరగతి వరకు 15 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇవి కాక అదనంగా పుస్తకాలు, బూట్లు, బెల్ట్, టై, ఐడెంటి కార్డులకు అదనంగా వసూలు చేస్తున్నట్లు తెలుపుతున్నారు. ఇలా అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యాల తీరుతో తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కార్పొరేట్ పాఠశాలల దోపిడీపై విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు తల్లిదండ్రులు తెలుపుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్మకం

ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు అమ్మకూడదనే నిబంధనలు ఉన్నా అవేమీ పట్టించుకోకుండా యాజమాన్యాలు జోరుగా (మిగతా 2లో)

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు

సంక్షేమ బోర్డు అమలుకు మరో ఉద్యమం

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు
- బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ: ఏళ్ల తరబడి పోరాడి కార్మికుల శ్రమతో సాధించుకున్న సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం మరో ఉద్యమానికి భవన నిర్మాణ కార్మికులు సంసిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా పదో మహాసభ బత్తుల పిచ్చయ్య నగర్ (రామవరప్పాడు రింగ్ సెంటర్ ఎం కన్వెన్షన్)లో సోమవారం జరిగింది. ముందుగా రామవరప్పాడు వంతెన సెంటర్ నుంచి మహాసభ ప్రాంగణం వరకు భవన నిర్మాణ కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. సంక్షేమ బోర్డును తెరిపించాలని, కార్మికుల హక్కులు కాపాడాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఈ నెల 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులు చేసిన నినాదాలు హోరెత్తాయి. ప్రదర్శన అనంతరం సభా ప్రాంగణంలో యూనియన్ జెండాను యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.అప్పారావు ఆవిష్కరించారు. అనంతరం (మిగతా 2లో)

ఆరో రోజు కార్మికుల నిరసన

... వార్త 4లో

హాకర్లకు అనుమతి ఇవ్వాలని వినతి

... వార్త 6లో

బుడమేరు గండ్లు పరిశీలన

... వార్త 8లో



పిజిఆర్ఎస్‌కు 79 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డిసిపి ఉదయారాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 79 ఫిర్యాదులను స్వీకరించారు. బాధితులతో మాట్లాడటంతో పాటు దివ్యాంగులు, వద్దుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అర్జీలను త్వరగా పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

మొదటిపేజీ తరువాయి

ఫీజుల దోపిడీ !

పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నాయి. జీవో నెంబర్ 41 ప్రకారం ఏ ఒక్క పాఠశాలలో పాఠ్యపుస్తకాలు కానీ, స్టేషనరీ కాని విక్రయించరాదని ఉన్నప్పటికీ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అధిక రేట్లకు అమ్ముతూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. ఇటీవల పెడనలో నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి నేరుగా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆయా పాఠశాలలు మండల స్థాయి అధికారులు నోటీసులిచ్చారు.

నిబంధనలు అతిక్రమణపై ఫిర్యాదు చేస్తే చర్యలు
కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి రామారావు

జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు అమ్మకూడదు. నిబంధనలు అతిక్రమించి అమ్మినట్లు రుజువైతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. అమ్ముతున్నట్లు సాక్ష్యాధారాలతో ఫిర్యాదు చేస్తే ఆ పాఠశాలను సీజ్ చేయడంతో పాటు అవసరమైతే పాఠశాల గుర్తింపు రద్దు చేస్తాం. ఫీజుల విషయంలో కూడా విద్యార్థులను ఒత్తిడి చేస్తే చర్యలు తప్పవు. ఎవరైనా అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

134 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 134 అర్జీలు వచ్చాయని.. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పోలీసు శాఖకు సంబంధించి 36, రెవెన్యూ శాఖకు సంబంధించి 35, విద్యా శాఖకు 12, మునిసిపల్, పట్టణాభివద్ధి 11, ఏపీసీపీడీసీఎల్‌కు 5, పంచాయతీరాజ్‌కు 4, మార్కెటింగ్‌కు 3, ఆరోగ్య శాఖకు 3, గ్రామీణ నీటి సరఫరాకు మూడు అర్జీలు వచ్చాయి. సర్వే, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్, విభిన్న ప్రతిభావంతులు శాఖ, ఆర్ఐవో, పౌరసరఫరాల విభాగాలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. ఉద్యాన శాఖ, ప్రభుత్వ పాలిటెక్నిక్, వ్యవసాయం, డీఆర్‌డీఏ, డ్వామా, బీసీ కార్పొరేషన్, ఇరిగేషన్, గ్రామ వార్డు సచివాలయాలు, దేవాదాయ, మైన్స్ అండ్ జియాలజీ, కాలుష్య నియంత్రణ మండలి, నీటి వనరులు విభాగాలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అర్జీదారులు సంతప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ కాకుండా ప్రజా సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని.. ఇందుకు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్

ప్రజాశక్తి-విజయవాడ: స్విమ్మింగ్ పూల్ నిర్వహణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటించాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గాంధీనగర్ స్విమ్మింగ్ పూల్, ధర్నాచౌక్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో స్విమ్మింగ్ పోటీలు జరుగుతున్నప్పటికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ నిర్వహించాలని, స్విమ్మింగ్ పూల్ లో వచ్చే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, షవర్, జిమ్, మరుగుదొడ్ల నిర్వహణ ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని కోరారు. ఏమైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే స్పందించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.స్విమ్మింగ్ పూల్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. స్విమ్మింగ్ పూల్ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మొక్కలు పెంచాలని అన్నారు. పోటీలు జరుగుతున్న సమయంలో ప్రేక్షకులు వీక్షించేందుకు గ్యాలరీలు అభివద్ధి చేయాలని అన్నారు. ధర్నా చౌక్ లో ఉన్న అన్న క్యాంటీన్ లో పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమ్మత్తులో ఉన్న వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ ద్వారా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ

అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్(ప్రాజెక్ట్సు) డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆదేశించారు. విఎంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం 13 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించడంతో పాటు, వాటికి శాశ్వత పరిష్కారం కనుగొనడంపై అధికారులకు సూచనలు ఇచ్చారు.ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులను, శాఖధిపతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారులకు తమ స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

PASSPORT LOST

The General Public is hear by information that **I SHIK MALIN, W/o. MOHAMMAD SAMIVULLA SHAIK,** age: 30 years , Door No.39-4-8, Maseed Street, Labbipet, Vijayawada NTR District, Lost my passport issued at Republic of India. While travelling on my bike from my house to M.G Road on 10-06-2025. After I reached PWD Ground, I found that I lost my Original Passport and inspite of my best efforts I am unable to trace it and it lost beyond recovery. If any body find please inform me on above address.**Passport No. U8439095.**

సంక్షేమ బోర్డు అమలుకు మరో ఉద్యమం

ప్రదర్శన నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు



నరసింహారావు

అప్పారావు

రామవరప్పాడు ఏరియా యూనియన్‌లో పని చేస్తూ ఇటీవల కాలంలో మృతిచెందిన పలువురు కార్మికులకు నివాళులర్పించారు. వేదికపై యూనియన్ కోసం పని చేసి ఇటీవల కాలంలో మృతిచెందిన ఎ.గోవింద్ చిత్రపటానికి ఉమామహేశ్వరరావు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. గత మహాసభ నుంచి ఇప్పటి వరకు యూనియన్ చేసిన వివిధ పోరాటాలు, వచ్చిన అనుభవాలు, సాధించిన విజయాల నివేదికను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహారావు ప్రవేశపెట్టారు. సభనుద్దేశించి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తెరిపించి, అమలు చేయడంలో గత వైసిపి ప్రభుత్వం బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కి కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని మండిపడ్డారు. కార్మికులకు సంబంధించిన రూ.2,500 కోట్ల సంక్షేమ బోర్డులోని నిధులను ప్రభుత్వాలు దారి మళ్లించి వేరే వాటికి ఖర్చు చేశాయన్నారు. భవన నిర్మాణ కార్మికులకు గతంలో ఏడాదిలో కనీసం 200 రోజుల పనులు దొరికేవని, ప్రస్తుతం కేవలం వంద రోజులు కూడా పనులు లేక, వచ్చే రాబడి తగ్గిపోయి, కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, అయినా ఈ ప్రభుత్వాలకు కార్మికుల సంక్షేమం పట్టడం లేదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు అమలు, సెస్ సక్రమంగా వసూలు చేయాలని, సంక్షేమ పథకాల అమలు కోసం దేశ వ్యాప్తంగా ఈ నెల 9న జరిగే సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ ఎ.కమల మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం పోరాటాలే మార్గమని, ఆ దిశగా యూనియన్‌ను బలోపేతం చేయాల్సిన కర్తవ్యం కార్మికులకు ఉందన్నారు.

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా
నరసింహారావు, అప్పారావు

అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పిల్లి నరసింహారావు, పుట్టెపు అప్పారావు, కోశాధికారిగా బి గోవింద్, గౌరవాధ్యక్షులుగా ఎ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎ శ్రీనివాసరావు, బి బెనర్జీ, కె సుధాకర్‌రెడ్డి, ధరణికోట శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులుగా విబి రాజు, కె శంకరయ్య, బి సన్యాల్‌తో పాటు 28 మందితో జిల్లా కమిటీ ఏర్పడింది. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, సంక్షేమ బోర్డు అమలుకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మహాసభ తీర్మానించింది. ఈ మహాసభలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డివి కృష్ణ, విజయవాడ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వరరావు, నాయకులు ఎం బాబూరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పొలం దస్తావేజులు పోయినవి

మోపిదేవి మండలం, కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామానికి చెందిన మత్తి రామకృష్ణారావు, భార్య : ఆదిమల్లికాంబకు చెందిన ఒరిజినల్ పొలం దస్తావేజులు పోయినవి. తనకు చెందిన య. 1-06 సెంట్లు ఆర్.యస్. నెం. 417.2బి కొక్కిలిగడ్డ కప్తానుపాలెంకు సంబంధించిన దస్తావేజులు డాక్యుమెంట్ నెం. 1627/1982 పోయినవి. 19-6-2025వ తేదీన మా గ్రామం నుండి ఆటోలో మోపిదేవి వెళుతుండగా మార్గమ్ధ్యంలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగలరు. లేదా తన సెల్ నెం. 7989753656 ఫోన్ చేసి చెప్పగలరు.

ఇట్లు
మత్తి ఆదిమల్లికాంబ, భర్త: రామకృష్ణారావు,
కె.కొత్తపాలెం, మోపిదేవి మండలం,
కృష్ణాజిల్లా. సెల్ : 7989753656

కనపడుట లేదు



పై ఫొటోలోని కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, పొట్టిపాడు, డోర్ నెం. 1-1, ముస్లిం వీధికి చెందిన **షేక్ ఇమామ్ సాహెబ్ (70 సం॥లు) తండ్రి : షేక్ సుబాన్ సాహెబ్,** అనే వ్యక్తి మతిస్థిమితం సరిగా లేకపోవటం వలన 6 నెలల క్రితం ఇంటినుండి వెళ్ళిపోయాడు. ఎవరికైనా కనపడిన ఎడల క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్ :
షేక్ నాగుర్‌వలి, తండ్రి :(లేట్) షేక్ మస్తాన్ సాహెబ్,
డోర్ నెం.1-1, ముస్లిం వీధి, పొట్టిపాడు పోస్ట్,
ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా. ఎ.పి.
పిన్ : 521286. ఫోన్ నెం 9924201834

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
F.D.P/I.A.No.128/2018
in O.S.No.60/2008

Between:-
గంగా అరుణ కుమారి....పిటిషనర్
మరియు
పాపోలు అప్పయ్య వగైరాలు ...రెస్పాండెంట్స్
టు
1. దూపగుంట అప్పారావు (R9),
S/o. వెంకటేశ్వర్లు
R/o చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, గుంటూరు టౌను & పోస్టు గుంటూరు జిల్లా.
2.దూపగుంట కోటేశ్వరరావు (R10)
S/o. వెంకటేశ్వర్లు, R/o. చందర్లపాడు గ్రామం & మండలం, ఎన్టీఆర్ జిల్లా
3.చౌడవరపు పద్మ (R11), W/o. శ్రీనివాసరావు, R/o. చందర్లపాడు గ్రామం&మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబర్ ఫైనల్ డిక్రీ పిటిషన్ లో శ్రీ కోర్టు వారు రిజిష్టర్ పోస్టు ద్వారా అనేక పర్యాయములు మీకు నోటీసులు జారీ చేసినను, మీరు నోటీసు అందుకొనక కాలయాపన చేయుచున్నందున పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయవలసిందిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ది 7-7-2025 వ తేదీన వాయిదా ఇచ్చియున్నందున మీరు స్వయంగా గాని, మీ ప్లీడర్ గారి ద్వారా గాని ఉదయం గం. 10:30 ని. లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానం చేయుదురని తెలియచేయుటమైనది. వాయిదా తేదీ :7- 7- 2025

//By Court Order//
కొనకంచి శ్రీనివాసరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నందిగామ. సెల్: 9640 645037

IN THE COURT OF THE HON'BLE XII DISTRICT JUDGE, R.R. DISTRICT AT L.B.NAGAR
O.S.No.919 OF 2016

Between:-
Vinay Stephen Devadatta& 3 others
....Petitioners/Plaintiffs
AND
E. Narsing Rao and 5 others
....Respondents/ Defendants

To,
D3. Atluri Suresh Kumar S/o. A. Venkateswara Rao Aged about: 37 Years, Occu: business R/o H.No. 4-5-30, Uppala pati Ramachendra Rao Street Chitti nagar, Vijayawada, Krishna District-AP
D4. Venigalla Srinivasa Rao S/o Srinivasa Rao@ Raja Rao Aged about:45 Years, Occu: business R/o H.No.29-106, RCM Old Clony Kondapally, Vijayawada, Krishna District-AP

Sir, Whereas the above named plaintiffs have filed the above said suit against you and others seeking for declaration of title, declaration of Reg.sale deeds are null and void. The Hon'ble court posted the matter on 16-07-2025 at 10.30.am for your appearance.

Therefore, you are hereby requested to appear before the Hon'ble XII district judge, R.R. District at L.B.Nagar at 10.30.am on 16-07-2025 either in person or through your counsel duly instructed. Otherwise the matter will be heard and decided exparte in your absence.

(BY ORDER OF THE COURT)
(ANJAJAH KANDULA)
R.Malleshwari
Advocates
H.No.3-1-694 Road No.6, Kakathiya colony, L. B. Nagar, Hyderabad - Ph.9949059075
Counsel for Plaintiffs

సమ్మె నోటీసులు అందజేత

గన్నవరం మండలంలో సమ్మె నోటీసులు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల 9వ తేదీన జరిగే కార్మికుల సమ్మెకు సహకరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సూరంపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో సమ్మె నోటీసులు పంపిణీ చేశారు. కార్మికుల హక్కుల పై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పోరాటం చేస్తేనే కార్మికుల హక్కులు కాపాడబడతాయని సిఐటియు జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు తెలిపారు. కంపెనీ యజమానులకు సమ్మె నోటీసులు అందజేశారు. సిఐ టియు నాయకులు తాతబ్బాయి, రమేష్, కొండా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9వ తేదీన చేపట్టే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేసేందుకు సహకారం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల, శానిటేషన్ కార్మికులు, పంచాయతీ కార్మికులు చల్లపల్లి మండల విద్యాశాఖ అధికారి2 పి.వెంకటేశ్వరరావుకు, చల్లపల్లి గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పివి మాధవేంద్రరావుకు సోమవారం సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ ఖరీదు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్న భోజన పథకం అధ్యక్షురాలు మద్దాల నాగరాణి, ఉప్పల వెంకటేశ్వరమ్మ, కంతేటి పార్వతి, ఎండి ఫైజున్నిషా, శానిటేషన్ కార్మికులు రాధా, సావిత్రమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నామని గుడివాడ మండల విద్యాశాఖాధికారి జగన్‌మోహనరావుకు ఎంఈవో కార్యాలయంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు, శానిటేషన్ కార్మికులు సమ్మె నోటీసును అందజేశారు. ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, మధ్యాహ్న భోజన కార్మికులు మేరుగు లూర్దుమేరి, వెంకటేశ్వరమ్మ, లక్ష్మీ, పద్మావతి, సరోజిని, శానిటేషన్ కార్మికులు ముంతాజ్ బేగం, ఝాన్సీ రాణి, సునీత తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** జూలై 9న జరిగే సమ్మెలో పాల్గొని విధులకు హాజరు కాబోమని తోట్ల వల్లూరులో పంచాయతీ కార్మికులు సిబ్బందికి సమ్మె నోటీసును అందించారు. కార్మిక చట్టాల అమలు, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, టెండర్ పద్ధతి పైన ఉన్న కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, తదితర కార్మికుల సంక్షేమ పథకాలు అమలు కోసం జూలై 9వ తేదీన జరగనున్న సమ్మెలో పాల్గొంటున్నట్లు కార్మికులు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, నాయకులు కొండలు బాబు, బాజీ, భాష,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ మండలంలో...



చల్లపల్లి మండలంలో...

ఉయ్యూరు రోటరీ క్లబ్‌కు అవార్డులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు రోటరీక్లబ్ కు 2024 సంవత్సరానికి వివిధ సేవాకార్యక్రమాలకు గాను ఎనిమిది ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. సంవత్సర కాలంలో పలు సేవాకార్యక్రమా లు నిర్వహించినందుకు విజయవాడ నుండి విజయనగరం వరకు రోటరీక్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు 2024 సంవత్సరానికి రోటరీ జిల్లా 3020 అవార్డులు ప్రకటించింది. రాజ మహేంద్రవరంలో ఆదివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా గవ ర్నర్ ఎమ్.వెంకటేశ్వరరావు నుండి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చొప్పరపు నాగ సుబ్రహ్మణ్యం, అమీర్ మీర్జా, మాజీ అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్ అవార్డులు అందుకున్నారు. రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిచండంతో పాటు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, మహిళలకు కుట్టు మిషన్లు, పర్యావరణ పరిరక్షణ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర సేవాకార్యక్రమాలకు అవార్డులు లభించినట్టు క్లబ్ అధ్యక్షుడు నాగసుబ్రహ్మణ్యం తెలిపారు.

డ్రైవర్ కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం వెంకట నరసింహపురంలో ఇటీవల మృతి చెందిన డ్రైవర్ గుడివాడ రాజేష్ కుటుంబానికి తోటి డ్రైవర్లు అండగా నిలిచారు. అతని కుటుంబానికి ఎయిర్ పోర్టు లో టాక్సీ డ్రైవర్లు అందరూ రూ. 9 వేలు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు

ప్రజాశక్తి-మొవ్వ : మండలంలోని చిన్నముత్తేవి గ్రామంలో గొర్రెలు, మేకల ఉచిత నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల టిడిపి అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కొమ్ము సౌదామని, గ్రామ పార్టీ అధ్యక్షులు సాయి ప్రసాద్, సిబ్బంది డి నరేంద్ర, వి రామకష్ణ పాల్గొన్నారు.

మీకోసం అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజలనుండి అందే మీకోసం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశం హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమాన్ని సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, కే ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, అదనపు ఎస్పీ సత్యనారాయణ, మెప్మా పీడీ సాయిబాబు,విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు లతో కలిసి నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. తొలుత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ ఈసారి ఆగస్టు 15 కు ప్రభుత్వం అమలుపరిచే 10 సూత్రాల పథకాలపై శకటాలను తయారు చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయని, ఆ ప్రకారంగా శకటాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఒక్కో సూత్రానికి సంబంధించి ముగ్గురు లేదా నలుగురు జిల్లా అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పనిచేస్తున్న మహిళా రిసోర్స్ పర్సన్ లకు జిల్లా కలెక్టర్ పరిపాలన సౌలభ్యం కోసం టాబ్ లను పంపిణీ చేశారు. మొత్తం 169 అర్జీలు వచ్చినట్లు కలక్టరేట్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వి పార్వతి, డి ఎఫ్ ఓ సునీత, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, ఉద్యాన అధికారి జే జ్యోతి, మత్స్యశాఖ పశుసంవర్ధక శాఖ అధికారులు చంద్రశేఖర్, చిన్న నరసిం హులు, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ఎస్పి కార్యాలయంలో 38 అర్జీలు స్వీకరణ

ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ లో పని చేస్తున్న మన అందరి బాధ్యత జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల విషయంలో బాధ్యతతో వ్యవహరించి, వారి విశ్వాసాన్ని నిలబెట్టడానికి ప్రతి పోలీసు అధికారి కషి చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 మంది తమ సమస్యలను అర్జిల రూపంలో అందించినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని రైతు భవన్ ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన వర్క్ షాపు నిర్వహించారు. సోమవారం సమీకత గ్రామీణ గిరిజన అభివద్ధి సేవా సంస్థ కట్టేవరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా వై శ్రీనివాస్ పాల్గొని ఆర్బిఐ నియమాలు, ప్రభుత్వ పథకాలు, రుణాలు, సబ్సిడీపై రుణాలు, బ్యాంకు ఖాతాల నిర్వహణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రత్యక్ష పరస్పర సంభాషణ ద్వారా వారు ఎదుర్కొంటున్న సందేహాలకు సమాధానాలు ఇచ్చార.ు డిపాజిటర్లకు తమ హక్కులు రక్షణ చర్యలపై గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించటమే కార్యక్రమా లక్ష్యం అని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ సహాయ సంచాలకులు జయప్రద మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలో రైతులు మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకింగ్ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఆర్ఎస్ శంకర్ రావు, ఆర్టిడ్స్ రాష్ట్ర సమన్వయకర్త షేక్ హుస్సేన్, మండల వ్యవసాయ అధికారి శుభహారిక పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంద పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని పతేలంక కాలువ పూడికతీత పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సబ్సిడీపై ఎరువులు, పురుగుమందులు రైతు సేవ కేంద్రం ద్వారా అందజేస్తోందన్నారు. పనులను వేగవంతం చేయాలని ఈసందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు పెద్దలు పాల్గొన్నారు.

డివైడర్ ఢీకొని ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : డివైడర్‌ను ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన మచిలీపట్నం నగర పరిధిలోని 31 వ డివిజన్ శారదా నగర్ వడ్డిరంగారావు విగ్రహం వద్ద సోమవారం జరి గింది. అతివేగం వల్ల ఈ రోడ్డు ప్రమాదం జరిగిందని, ప్రమాదం జరిగినప్పుడు ఇద్దరు వ్యక్తులు స్పాట్‌లో మృతి చెందగా బైక్ 40 మీటర్లు దూసుకు వెళ్ళింది. విషయం తెలుసుకున్న ఇనకుదురు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుల్లో చిన్నాపురం గ్రామానికి కి చెందిన దాలిపర్తి పవన్ (23) ఇంకొక యువకుడు కోడూరు కు చెందిన రవీంద్ర గుర్తించారు. వీరిద్దరూ గౌతమ్ ట్రావెల్డ్ లో క్లీనర్ గా పని చేస్తున్నారని తెలిపారు. మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం మచిలీపట్నం సర్వ జన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు, రేపు ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు మండలం సింగలూరు భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జూలై ఒకటో తేదీ నుంచి 2 వరకు రిమూవబుల్ కంప్లీట్ డెంచర్ (తీసి పెట్టుకునే పూర్తి పళ్ల సెట్) ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించ నున్నట్లు ఆ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా సింగలూరు బండారు బ్రహ్మారావు, సీతామహాలక్ష్మి మెమోరియల్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్యం పొందే ఆసక్తి గలవారు 98496 74267నెంబర్‌కు ఫోన్ చేయగలరని డాక్టర్ బండారు కోరారు.

నాగేశ్వరరావు దంపతులను అభినందిస్తున్న దృశ్యం

నాగేశ్వరరావు సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరావు సేవలు స్ఫూర్తి దాయకం అని జిల్లా విద్యాశా ఖాధికారి పివిజె రామా రావు అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా గత 36 సంవత్సరముల నుండి సేవలందిస్తూ సోమవారం పదవి విరమణ చేసిన ఎం.నాగేశ్వర రావును జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె రామారావు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడి లు రావుఫ్ ,విద్యాలత , పల్నాడు హుస్సేన్ , ఎస్ సి ఇ ఆర్ టి, ప్రొఫెసర్ డి వి శ్రీమన్నారాయణ , యుటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెపి ఉమహేశ్వరవు, జిల్లా గౌరవ అధ్యక్షులు జె.లెనిన్ బాబు,పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు ఇన్చార్జి ఎంపిడిఒగా ఇమ్రాన్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గుడ్లవల్లేరు మండల పరిషత్ ఆఫీస్‌లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎండి ఇమ్రాన్‌ని ఇంచార్జ్ ఎంపీడీవోగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు పనిచేస్తున్న ఎంపీడీవో టీ. విజయ సారథి పదవీ విరమణ అయినందున ఇన్చార్జి బాధ్యతలను ఇమ్రాన్‌కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

50 శాతం సబ్సిడీతో పశువుల దాణా

పశు వైద్యాధికారి కె ఉదయ శంకర్

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలో పశువుల దాణా 50శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు మండల పశు వైద్య శాఖ అధికారి కే ఉదయ్ శంకర్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పశువులు దానాకట్ట 1100 రూపాయలు ఉండగా అది సబ్సిడీతో 550 రూపాయలకే అందిస్తున్నట్లు తెలిపారు. గొర్రెల మేకలు నత్తల నివారణకు డి వార్మింగ్ ప్రోగ్రాం ఈనెల 26 నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురక జబ్బులకు టీకాలు వేస్తున్నామని గొర్రెలకు తమ టీకాలు, నీతి వ్యాక్సిన్లు వేస్తున్నామని తెలిపారు. మండలంలో 10వేలు గేదెలు, 1800 ఆవులు, 20 150 మేకలు, 5000 గొర్రెలు ఉన్నాయని తెలిపారు.

కాచి చల్లార్చిన నీటినే తాగాలి

వైద్యులు కూరపాటి శంకరరావు

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రస్తుతం వర్షాకాలం అవడంతో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచిన నీటిని తాగాలని ఆర్ఎంపీ వాసవి హాస్పిటల్ వైద్యులు కూరపాటి శంకరరావు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు కలుషిత నీటిని త్రాగటం వల్ల డయేరియా, వాంతులు, అతి సారం, విరోచనాలు, వచ్చే అవకాశం ఉందన్నారు దోమ కాటుకు గురైతే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకుతాయని జింక్ ఫుడ్ తీసుకోవటం వలన గ్యాస్ ట్రబుల్ వస్తుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాలని పేర్కొన్నారు. భోజనం చేసే ముందు కాళ్లు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వేడివేడి పదార్థాల్ని తినాలని పేర్కొన్నారు.

షుగర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ పసుమర్తి వాసు బాబు

ప్రజాశక్తి - నందిగామ : షుగర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని నందిగామ డాక్టర్ వాసు స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పసుమర్తి వాసుబాబు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ నేటి రోజుల్లో మారిన ఆహారపు అలవాట్లు, కాలుష్యం వల్ల వ్యాయామం లేకపోవడం వల్ల ఎక్కువమంది షుగర్ వ్యాధి బారిన పడుతున్నారని పేర్కొన్నారు. తరచుగా అతిమూత్రం, ఆకలి ఎక్కువగా ఉండటం, నీరసం, కాళ్ల తిమ్మిర్లు, సన్నబడిపోవడం ఒంటి లక్షణాలు ఉన్నట్లయితే వారు షుగర్ వ్యాధి బారిన పడే అవకాశం ఉందన్నారు. రక్తం ఫాస్టింగ్, పోస్ట్ లంచ్, హెచ్ బి ఏ 1సి ఒంటి పరీక్షలు ద్వారా షుగర్ వ్యాధి నిర్ధారణ అవుతుందన్నారు. ఆహారం కొద్దిగా మాత్రమే తీసుకోవాలి. రోజు అరగంట నడవాలి. షుగర్ వ్యాధిగ్రస్తులు తరచుగా తమ షుగర్ను కనీసం నెలకు ఒకసారి చెక్ అప్ చేయించుకుంటూ మందులు క్రమపద్ధతిలో వాడాలని సూచించారు. వైద్యుల పర్యవేక్షణలో మందులు తీసుకోవాలని తెలిపారు. షుగర్ తక్కువ అయితే చెమట పోయడం, గుండె దడ, చేతులు వణుకుట ఉంటుంది. మూడు చెంచాల షుగర్ గాని, గ్లూకోస్ గాని తీసుకుంటే షుగర్ కంట్రోల్ అవుతుంది.

జాతీయ పోటీల విజేతలకు ప్రోత్సాహకాలు విడుదల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జాతీయ క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో క్రీడాప్రోత్సా హకాలను విడుదల చేయడం వల్ల వారిలో మరింత ఉత్తేజాన్ని రేకెత్తిం చేందుకు దోహదపడ తాయని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ వేదికగా జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకూ జరిగిన 38వ జాతీయ పోటీల్లో గెలుపొందిన ఏపీ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రోత్సాహకాలు విడుదల చేసినట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి తలపడి గెలుపొందిన 15 మంది విజేతలకు రూ.91.75లక్షలు విడుదల చేయడం సంతోషదాయకమని వెల్లడించారు.

ఆధునిక సాంకేతికతతో వైద్య సేవలు

డాక్టర్ శ్రీ హర్ష గుత్తికొండ, ఎండోవాస్కులర్ సర్జన్

విజయవాడ : అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో శ్రీహర్ష వాస్క్యులర్ సూపర్ స్పెషాలిటీ సెంటర్ – సీతారామపురం సిగ్నల్ జంక్షన్ వద్ద అందరికీ అందుబాటులో వాస్కులర్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల్లో అత్యున్నత వైద్య సేవలందిస్తున్న ప్రముఖ హాస్పిటల్ అని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీరామ్ ప్రజాశక్తికి వివరించారు. డాక్టర్ గుత్తికొండ శ్రీ హర్ష ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలోని పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ నుండి బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ (ఎంబిబిఎస్) పొందారు. విజయవాడలోని పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ నుండి మాస్టర్ ఆఫ్ సర్జరీ (ఎంఎస్ జనరల్ సర్జరీ) పూర్తి చేశారు. యుఎస్‌ఎలోని కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ అనుబంధ ఎల్ కామినో హాస్పిటల్ నుండి ఎండోవాస్క్యులర్ సర్జరీ ప్రొసీజర్స్, ఫుట్ క్లినిక్‌లో ఫెలోషిప్‌లో అత్యున్నత వైద్య ప్రమాణాలు, నైతికతను నిర్ధారిస్తూ ఇండియన్ మెడికల్ కౌన్సిల్, విజయవాడలోని ఎపిఎన్ఎ ద్వారా మంచి గుర్తింపు లభించిన ప్రముఖ వైద్యులు డా. గుత్తికొండ శ్రీ హర్ష. ఎం.ఎస్.రామయ్య మెడికల్ కాలేజ్ బెంగుళూరులో వాస్కుఓయలర్, ఎండోవాస్క్యులర్ సర్జరీలో ఎం.సిహెచ్ పూర్తి చేశారు.

క్లినికల్ నైపుణ్యం

రోగి పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి ప్రతి రోగికి అవసరమైన చికిత్సను ప్రణాళిక బద్ధంగా వైద్యం అందిస్తారు. అత్యున్నత ప్రమాణాలతో వైద్యం అందించడమే కాకుండా, ఉత్తమ ఫలితాలను సాధించడం, వారి జీవన నాణ్యతను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తారు.



స్వచ్ఛంద కార్యక్రమాలు : డాక్టర్ శ్రీ హర్ష గుత్తికొండ ఒకపక్క వైద్యం అందిస్తూనే రోటరీ క్లబ్, రౌండ్ టేబుల్ ఇండియా వంటి పలు ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఈ పాత్రల ద్వారా, ఆయన వైద్య శిబిరాలను నిర్వహిస్తూ తన వంతు సహాయాన్ని అందజేస్తున్నారు.

వృత్తిపరమైన సభ్యత్వాలు : డాక్టర్ గుత్తికొండ సొసైటీ ఫర్ వాస్కులర్ సర్జరీ యూరోపియన్ సొసైటీ ఫర్ వాస్క్యులర్ సర్జరీ ఇఎస్‌విఎస్ వంటి అనేక వృత్తిపరమైన సంస్థల్లో సభ్యుడిగా కొనసాగుతున్నారు.

డయాబెటిక్ ఫుట్ కేర్: అడ్వాన్స్ వౌండ్ కేర్ మేనేజ్‌మెంట్ : రక్త గడ్డలు డివిటి శరీరంలోని ఒకటి లేదా అంతకంటే ఎక్కువ లోతైన సిరల్లో, సాధారణంగా కాళ్ళలో రక్తం గడ్డకట్టడం (థ్రాంబస్) ఏర్పడినప్పుడు డీప్ వెయిన్ థ్రాంబోసిస్ డివిటి సంభవిస్తుంది.

దీర్ఘకాలిక నాన్ - హీలింగ్ అల్సర్స్ : మార్గదర్శక సంరక్షణతో దీర్ఘకాలిక నాన్–హీలింగ్ అల్సర్‌లను మార్చడం.

ఎలిఫెంటియాసిస్ : వాపును తగ్గించడం వంటి పలు రోగాలకు అత్యాధునిక వసతులతో సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తున్న ప్రముఖ హాస్పటల్.

వాస్కులర్ శస్త్రచికిత్స ఎందుకు అవసరం?

వెరికోస్ వెయిన్స్ : సిరలు అనేవి శరీరం నుండి గుండెకు రక్తాన్ని తీసుకుపోయే గొట్టాలు, సిరలు ఉబ్బి మెలితిరిగితే, వాటిని వెరికోస్ వెయిన్స్ (ఉబ్బిన సిరలు) అని అంటారు. ఎక్కువగా కాళ్లలో కనిపిస్తాయి. ఉబకాయం ఉన్నవారిలో, గర్భిణీ స్త్రీలలో, హార్మోనల్ మందులు వాడే వారిలో, వంశ పారంపర్యంగా ఎక్కువగా కనబడతాయి. దీర్ఘకాలిక నొప్పి, కాలి వాపు, రక్తనాళాలు పైకి కనిపించడం, ఉబ్బిపోవడం, చర్మంలో మార్పులు కనిపిస్తాయి.

పివిడి అనగా ఏమిటి ? : పివిడి అంటే శరీరంలోని వివిధ భాగాలకు రక్తాన్ని సరఫరా చేసె రక్తనాళాల్లోని కొవ్వు పేరుకుపోవడం వల్ల రక్త ప్రసరణకు అవరోధం ఏర్పడుతుంది. రక్తనాళాలు ఎక్కువగా ప్రభావితం అవుతాయి.

పివిడి లక్షణాలు ? కాళ్ళలో తిమ్మిరి, నొప్పి ఉండడం, కాళ్ళ గాయాలు త్వరగా తగ్గకపోవడం, చర్మం పాలిపోవడం లేక నీలిరంగులోకి మారతాయి. రెండు కాళ్ల ఉష్ణోగ్రతలో తేడా ఉండటం, కాళ్ళ పై జుట్టు రాలిపోవడం, కాలి వేళ్ళ రంగు మారతాయి.

డివిటి అనగా ఏమిటి ? : డీప్ వేయిన్ తంబ్రోసిస్ అనగా వెయిన్స్ (చెడు రక్తనాళం) రక్తం గడ్డ కట్టటం. డివిటి దానంతట తాను ప్రమాదకరం కాదు, కానీ కొన్ని సందర్భాల్లో బ్లడ్ క్లోట్ పగిలిన ఎడల జీవితం ప్రమాదంలో పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రక్తనాళాల్లో ఈ క్లోట్ పయనించి ఊపిరితిత్తులలో ఇరుక్కుపోతే పల్మనరీ ఎంబాలిజం అంటారు. దీన్ని గుర్తిస్తే నిరోధించవచ్చు.

కనిపించే లక్షణాలు : పిక్కలు బిగిసుకుపోవడం, కాలు వాపు, నొప్పి రావడం, డివిటి ఏరియాలో వేడిగా ఉండటం, ఆ ఏరియాలో చర్మం ఎర్రబడటం రంగు మారతాయి.

సేవా సంస్థలు : డాక్టర్ శ్రీ హర్ష గుత్తికొండ రోటరీ క్లబ్, రౌండ్ టేబుల్ ఇండియాలో చురుకుగా పాల్గొంటారు. రెండు సంస్థల్లో చైర్మన్, అసిస్టెంట్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పటివరకు తమ ఆసుపత్రిలో 10 వేల మందికి పైగా రోగులకు చికిత్స అందించామని తెలిపారు. ఇతర వివరాలకు విజయవాడ, సీతారాంపురంలో ఉన్న శ్రీహర్ష వాస్కులర్ సెంటర్లో సంప్రదించవచ్చన్నారు.

ఆరో రోజు కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న కాశీనాథ్, కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ (వాటర్, పార్కు వెహికల్ డిపో మెకానిక్, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్) కార్మికులకు జీతాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆరో రోజు నిరవధిక సమ్మె జరుగుతుంది. ఈ రోజు పార్క్ సెక్షన్ కార్మికుల వాళ్ళు పనిచేసే పనిముట్లతో పని ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నా చౌక్ లో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడుతున్న మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వర రావు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాల పెంపుదల కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం ఇప్పటికి విజయవాడ నగరంలో ప్రారంభించి ఆరు రోజులైందని అన్నారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీల్లో పారిశుధ్య, వెహికల్ డిపో డ్రైవర్లు క్లీనర్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కార్మికులను రంగంలోకి 4వ తేదీ తర్వాత నిరవధిక సమ్మెలోకి దిగుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపల్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు ఎనిమిది సంవత్సరాల క్రితం పెరిగిన జీతం తప్ప ఎనిమిది సంవత్సరాల నుంచి ఒక రూపాయి జీతం పెరగలేదనానరు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచని పక్షంలో ఈ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని అన్నారు ఈ ధర్నాకు మద్దతుగా మున్సిపల్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దనీకొండ వెంకటేశ్వరరావు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ఎస్.జ్యోతి బస్, నగర కోశాధికారి డి స్టీఫెన్ బాబు, వాటర్ సెక్షన్ బాధ్యులు దుర్గారావు, నల్ల శ్రీను, సైదులు, నారాయణ, పార్క్ సెక్షన్ బాధ్యులు టీ చిన్న, వెంకటరావు, స్వరూప, వెహికల్ డిపో మెకానిక్ సెక్షన్ బాధ్యులు దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, ప్రసాద్, డిపి సెక్షన్ కార్మికులు కూడా మద్దతు తెలిపారు. నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ప్రవీణ్, నగర ఉపాధ్యక్షురాలు టీ తిరుపతమ్మ,ఎం.బుజ్జమ్మ, కృష్ణవేణి, శీలం దాసు ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

నిల్వ ఆహార పదార్థాలు తినొద్దు

ఆర్ఎంపి వైద్యులు టి.రామారావు

ప్రజాశక్తి - వత్సవాయి : నిల్వ ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువ రోజులు ఫ్రిజ్లో ఉంచుకొని తింటే బ్యాక్టీరియా సోకి అవి అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని ఆర్ఎంపీ వైద్యులు టి రామారావు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రతి వ్యక్తి బయట నుంచి ఇంట్లోకి వచ్చిన తర్వాత ఎప్పటికప్పుడు కాళ్ల చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని అప్పుడు అనారోగ్యాలకు గురికాకుండా ఉంటారని అన్నారు. ఇంటి ఆవరణ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. ఇంటి ముందు సైడ్ కాలవలో ఫినాయిల్, కిరోసిన్ చల్లుకోవాలని బ్లీచింగ్ చల్లుకోవాలని తెలిపారు వర్షాకాలంలో పాత నీరు పోయి కొత్త నీరు ప్రవహించడంతో మంచినీళ్లలో మార్పులు వస్తాయి కావున కాచి చల్లార్చిన నీటిని తాగాలని అన్నారు. ప్రతి వ్యక్తి చేతి గోళ్లు తీసుకోవాలని చేతి గోళ్లు మట్టి చేరి బ్యాక్టీరియా ఉండి బ్యాక్టీరియా నోటి ద్వారా ద్వారా కడుపులోకి వెళ్లి అనారోగ్యాలకు గురి చేస్తుందని అన్నారు అదేవిధంగా చల్లని పదార్థాలు తినకూడదని ఎక్కువ కూల్ వాటర్ తీసుకోకూడదని తెలిపారు. వేడివేడి పదార్థాల్ని తీసుకోవాలని పేర్కొన్నారు. 15 రోజులకు ఒకసారి బ్లీచింగ్ సెల్లుకోవాలని పేర్కొన్నారు. గాబు దగ్గర మురికి నీరు నిలవ లేకుండా చూసుకోవాలని తెలిపారు బాత్రూం లో కూడా బ్లీచింగ్ చల్లుకొని శుభ్రం చేసుకోవాలని పేర్కొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

డాక్టర్ సోందుమియా, కన్నెవీడు

ప్రజాశక్తి వత్సవాయి : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎంపీ వైద్యులు సోనియా అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గ్రామాల్లో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని అన్నారు దోమల మందులను పిసికారి చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా వాతావరణంలో మార్పులు జ్వరాలు ప్రభులే అవకాశం ఉన్నందున ఆరోగ్య చేయాలని పేర్కొన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. దోమల నిర్మూలించుకోవాలని తెలిపారు. కుండల్లో. టైర్లలో, గాబుల్లో, కొబ్బరి బోండాల్లో నీరు నిలవ లేకుండా ఉంచుకున్నట్లయితే దోమలు విస్తరించకుండా ఉంటాయని తెలిపారు. దోమల వద్ద సెందకుండ నిర్మూలించుకోవాలని పేర్కొన్నారు. కాశి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలిపారు. వర్షాకాలంలో వేడివేడి పదార్థాల్ని తినాలని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కలుషిత నీటిని త్రాగటం వలన నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, టైఫాయిడ్, కామెర్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.

ఆస్పత్రికి రావడమే కీలకం

• కేన్సర్ చికిత్సపై అంకాలజీ సర్జన్ డాక్టర్ వి.ధర్మేంద్రకుమార్

రోగులు ఆస్పత్రికి ఏ దశలో వస్తున్నారన్నదే కేన్సర్ చికిత్సలో అత్యంత కీలకమని విజయవాడ మణిపాల్ ఆస్పత్రి అంకాలజీ సర్జన్, రోబటిక్ సర్జరీ నిపుణులు డాక్టర్ వి. ధర్మేంద్ర కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కేన్సర్ వ్యాధికి సంబంధించిన వివిధ అంశాలను ఆయన వివరించారు. 'ఏ మాత్రం అనుమానం వచ్చినా ఆస్పత్రికి వచ్చి అవసరమైన అన్ని పరీక్షలు చేయించుకోవాలి. మొదటి దశలోనే ఆస్పత్రికి వస్తే 80 నుండి 90 శాతం వరకు కేన్సర్ నయం అయ్యే అవకాశం ఉంది. రెండో దశలో వస్తే 70 నుండి 80శాతం వరకే నయం అయ్యే అవకాశం ఉంది. 3వ దశలో ఇది 40 నుండి 50 శాతానికి తగ్గుతుంది. అదే నాల్గో దశకు వ్యాధి చేరుకుంటే కొద్దిమందికి మాత్రమే వ్యాధి నయమయ్యే అవకాశం ఉంటుంది' అని ఆయన చెప్పారు. 'దీనిని బట్టే రోగి సకాలంలో ఆస్పత్రికి రావడం అనేది ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవచ్చు' అని డాక్టర్ ధర్మేంద్ర కుమార్ అన్నారు. ఇంటర్వ్యూ పూర్తి వివరాలు

ప్రశ్న: కేన్సర్ అంటే ఏమిటి?

క్యాన్సర్ అనేది శరీరంలోని కణాలు నియంత్రణ కోల్పోయి, వేగంగా పెరిగి, అవాంఛనీయంగా శరీర అవయవాలను ఆక్రమించి, వాటి పనితీరును దెబ్బతీసే తీవ్రమైన వ్యాధి. సాధారణంగా శరీర కణాలు పుట్టి, పనిచేసి, మరణిస్తాయి. కానీ కొన్ని కణాలు అలా చనిపోకుండా, నియంత్రణ తప్పి, వేగంగా పెరుగుతూ కేన్సర్ కణితిగా మారతాయి. ఇవి పుట్టిన చోట మాత్రమే కాకుండా, రక్తం ద్వారా లేదా లింఫ్ వ్యవస్థ ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, అక్కడ కూడా ప్రభావం చూపుతాయి.

ప్రశ్న : క్యాన్సర్ వచ్చే కారణాలు ఏమిటి?

కేన్సర్ రావడానికి ఒక కారణం అంటూ ఏమీ లేదు. కుటుంబంలో అప్పటికే కేన్సర్ ఉంటే, జన్యుపరమైన కారణాల వల్ల వచ్చే అవకాశం ఉంది. ఆహారం, జీవనశైలి అలవాట్లు, (పొగ తాగడం, మద్యపానం) ప్రమాదకర రసాయనాలు, అధిక రేడియేషన్ వచ్చే ప్రాంతాల్లో ఉండటం, కొన్ని రకాల వైరస్‌లు (హెచ్‌పివి హెపటైటిస్ బి, సి), కొన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాయామ లోపం వంటివి కూడా కేన్సర్‌కు కారణం కావచ్చు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కేన్సర్‌ను నివారించే అవకాశమూ ఉంది.

ప్రశ్న : మనదేశంలో ఎక్కువగా కనిపించే కేన్సర్లు ఏవి?

ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణ భారతంలో కడుపు, పేగు, అన్నవాహిక కేన్సర్లు అధికంగా కనపడతాయి. ఇక్కడి ప్రజలు పులుపు, కారం, మసాల వంటలతోపాటు ఊరగాయ పచ్చళ్ళ ఎక్కువగా తినడం దీనికి కారణం. జీవనశైలి కూడా కొంత కారణం. అలాగే పురుషులలో ఎక్కువగా ఊపిరితిత్తులు, నోటి, ప్రోస్టేట్ కేన్సర్లు కనిపిసున్నాయి. స్త్రీలలో రొమ్ము కేన్సర్ అత్యధికంగా ఉంటోంది. దాని తర్వాత గర్భాశయ, అండాశయ కేన్సర్లు ఉన్నాయి.

ప్రశ్న : కేన్సర్‌ను ఎలా గుర్తించాలి ?

ప్రతి కేన్సర్‌కు వేర్వేరు లక్షణాలు ఉంటాయి. మెదడు కేన్సర్‌కు తరచూ తలనొప్పి, ఫిట్స్, జ్ఞాపకశక్తి కోల్పోవడం కనిపిస్తాయి. నోటి కేన్సర్‌కు నోటి పుండ్లు, రక్తస్రావం, మెడలో గడ్డలు, దంతాల మధ్య వాపు వస్తుంది. రొమ్ము కేన్సర్‌లో గడ్డలు, చనుమొన దగ్గర రక్తస్రావం, రొమ్ము ఆకారంలో మార్పు కనిపిస్తుంది. ఊపిరితిత్తుల కేన్సర్‌లో దగ్గు, ఛాతి నొప్పి, శ్వాసకష్టాలు ఉంటాయి. కాలేయ కేన్సర్‌లో జాండీస్, ఆకలిలేకపోవడం, వాంతులు, పొట్ట ఉబ్బిపోవడం కనిపిస్తుంది. ఎముక కేన్సర్‌కు ఎముకల్లో వాపు, నొప్పి లక్షణాలు ఉంటాయి. బ్లడ్ కేన్సర్‌కు చేతుల మీద మచ్చులు, గడ్డలు, వాపులు, రక్తం పోవడం, చిగుళ్ల నుండి రక్తస్రావం తదితర లక్షణాలు కనిపిస్తాయి. పేగు కేన్సర్‌కు మలం నుండి రక్తం పడటం, మల విసర్జన సమయంలో నొప్పి ఎక్కువగా ఉండటం, కడుపునొప్పి, ఉబ్బసం వంటివి కనపడతాయి. గర్భాశయ ముఖ ద్వార కేన్సర్లలో రక్తస్రావం (కలయిక తరువాత, రుతుస్రావాల మధ్య) వైట్ డిశ్చార్జ్ ఉంటుంది. ఈ లక్షణాలు కనిపించగానే కేన్సర్ ఉన్నట్లు కాదు. కానీ ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవడం అన్ని విధాలా మేలు.

ప్రశ్న : కేన్సర్ నిర్ధారణకు ఏమి చేస్తారు ?

బ్లడ్ కేన్సర్‌కు రక్తపరీక్షలు, బోన్‌మారో టెస్ట్ చేస్తారు. వీటివల్ల అసాధారణంగా ఉండే బ్లడ్ కౌంట్‌లు తెలుస్తాయి. ఇతర సాలిడ్ కేన్సర్లకు ఎక్స్-రే, అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, పెట్ స్కాన్ తీయాల్సి ఉంటుంది. అనుమానాస్పద గడ్డకు సూది పరీక్ష (ఎఫ్‌ఎన్‌ఎసి) చేస్తారు. అవసరమైతే బయాప్సీ ద్వారా కణితిని ల్యాబ్‌కు పంపిస్తారు. ఆ తర్వాత కేన్సర్ దశను (స్టేజింగ్) పెట్ లేదా సిటి స్కాన్ ద్వారా గుర్తిస్తారు. దీంతో రోగ నిర్ధారణ పూర్తవుతుంది. ఆ తరువాత అత్యంత కీలకమైన ఘట్టం ! అది చికిత్స ప్రణాళికను రూపొందించడం. దీనికోసం 'ట్యూమర్ బోర్డు' సమావేశం అవుతుంది. ఈ బోర్డులో ఆంకాలజీ సర్జన్, మెడికల్ ఆంకాలజిస్టు, రేడియేషన్ ఆంకాలజిస్టు, పాథాల జిస్టు, రేడియాలజిస్టు ఇలా వివిధ విభాగాలకు చెందిన నిపుణులు ఉంటారు. ఈ సమావేశంలో రోగి ఆరోగ్యం, కేన్సర్ దశ వీటన్నింటిని పరిశీలించి, చికిత్సకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తాం. ఇక్కడ గుర్తుంచుకోవాల్సింది ఏమిటంటే చికిత్స ఒక్కో రోగికి ఒక్కో రకంగా ఉంటుంది. అందరికీ ఒకే రకంగా ఉండదు. కేన్సర్‌కు చికిత్స అందించే పెద్ద ఆస్పత్రులలో సాధారణంగా ఈ తరహా ఏర్పాటు ఉంటుంది.

ప్రశ్న : కేన్సర్ చికిత్సా విధానాలు వివరించండి

కేన్సర్ చికిత్స మూడు ప్రధాన విభాగాలుగా ఉంటుంది. శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించడం, మందుల ద్వారా కేన్సర్ కణాలను చంపడం, రేడియేషన్ థెరపీ ద్వారా కేన్సర్ కణాలను నాశనం చేయడం వంటివి. కేన్సర్ స్థితిని బట్టి కొందరికి ఈ మూడూ చేయాల్సి రావొచ్చు. మరికొందరికి ఆ అవసరం రాకపోవచ్చు. వీటితోపాటు ఇమ్యూనోథెరపీ, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వంటివి కూడా అందుబాటులోకి వచ్చాయి. సర్జరీలలో కూడా రోబోటిక్ సర్జరీ, మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ (తక్కువ కోత) ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ వంటి ఆధునిక పద్ధతులు ఉన్నాయి. దశ, రోగి ఆరోగ్య పరిస్థితి, కేన్సర్ రకం బట్టి చికిత్స మారుతుంది. కొన్ని రకాల కేన్సర్లకు సర్జరీ అవసరం కూడా ఉండకపోవచ్చు. రెక్టల్ కేన్సర్లలో (మల ద్వార) కొన్ని రకాలకు ఇమ్యునోథెరపీ ద్వారా పూర్తిగా నయమయ్యే అవకాశం ఉంది. వీరికి మాలిక్యులర్ టెస్ట్ చేస్తాం. దీనికి పాజిటివ్‌గా వస్తే ఇమ్యునోథెరపీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చు. ప్రస్తుతం మాలిక్యులర్ బేస్డ్ ట్రీట్‌మెంట్ కీలకంగా మారుతోంది.

ప్రశ్న : కేన్సర్ వచ్చిన భాగాన్ని పూర్తిగా తొలగించాల్సిదేనా?

కాదు, ఇది ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ. రొమ్ము కేన్సర్ వస్తే గతంలో దానిని పూర్తిగా తొలగించడమే మార్గమని భావించేవారు. ఇప్పుడు రొమ్మును తొలగించాల్సిన అవసరం లేదు. కేన్సర్ గడ్డను మాత్రమే ఇప్పుడు తొలగిస్తున్నాం. మిగిలిన రొమ్మును సర్జరీకి ముందు ఉన్న ఆకారంలోకి తీసుకువచ్చి, కాస్మటిక్ రిజల్ట్ తీసుకువచ్చి వైద్యం చేస్తున్నాం. అదేవిధంగా ఊపిరితిత్తులకు కేన్సర్ వస్తే గతంలో ఎక్కువ భాగాన్ని తొలగించేవారు. ఇప్పుడు కేన్సర్ సోకిన భాగాన్ని మాత్రమే తీసివేస్తున్నాం. రెక్టల్ కేన్సర్లలో కూడా గతంలో పూర్తిగా పేగును తొలగించే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. పెద్దపేగు (కొలాన్) కేన్సర్‌లో గతంలో మలాన్ని తీసుకువచ్చే భాగాలను బయటకు పెట్టేవారు. దీంతో చాలా మంది ఆ సర్జరీ చేసుకోవడానికి సిద్ధప డేవారు కాదు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. రోబోటిక్ సర్జరీ, స్టాపులర్ ఏర్పాటు చేయడం వం టి ఆధునిక పద్ధతులు అందు బాటులోకి రావడంతో 95 శాతం కేసులలో అటువంటి అవసరం రావడం లేదు.

ప్రశ్న : రోబోటిక్ సర్జరీ ప్రత్యేకత ఏమిటి?

గతంలో పొట్ట పేగుకు కేన్సర్ వస్తే ఆ ప్రాంతం మొత్తాన్ని తెరిచి, సర్జరీ చేయాల్సివచ్చేది. ఇది రోగికి విపరీతమైన శ్రమ ఇవ్వడంతో పాటు, అనేక రకాల సైడ్ ఎఫెక్ట్సుకు దారి తీసేది. ఇప్పుడు కీ హోల్ సర్జరీ, రోబోటిక్ సర్జరీల వంటివి అందుబాటలోకి వచ్చాయి. రోబోటిక్ సర్జరీ అంటే అంతా రోబోలు చేస్తాయన్న అభిప్రాయం ఉంది. కానీ, అది సరికాదు. రోబోల సహాయంతో సర్జన్ చేసే శస్త్ర చికిత్స ఇది. చిన్న రంధ్రాల ద్వారా రోబోటిక్ చేతుల సాయంతో శస్త్రచికిత్స చేస్తారు. దీనిలో 3డి విజన్ ఉంటుంది. చిన్న చిన్న నరాలను కూడా పూర్తిగా చూడగలం. అందువల్ల సర్జరీలో అత్యంత ఖచ్చితత్వం వస్తుంది. తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరితంగా కోలుకోవడం, ఆసుపత్రి జీవితం తక్కువగా ఉండటం దీని ప్రత్యేకత. ముఖ్యంగా పేగు, గర్భా శయ, రొమ్ము, ప్రోస్టేట్ కేన్సర్‌లలో దీన్ని ఎక్కువగా వాడుతున్నారు.

ప్రశ్న : క్యాన్సర్ చికిత్సలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) పాత్ర ఏమిటి?

కేన్సర్ చికిత్సలో ఎఐ సానుకూల పాత్ర పోషిస్తోంది. రోగ నిర్ధారణలో దీని పాత్ర కీలకంగా మారుతోంది. సిటి, ఎంఆర్ఐ, పెట్ స్కాన్‌లను ఎఐతో విశ్లేషించ గలుగుతున్నాం. ఫలితంగా చాలా చిన్న అంశాలను కూడా గుర్తిస్తున్నాం.

ప్రశ్న : 4వ దశ కేన్సర్‌కు ఇప్పటికీ చికిత్సలేదా?

కేన్సర్ 4వ దశలోనూ ప్రస్తుతం ఆధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. హెచ్ఐపిఇసి సర్జరీ ద్వారా కడుపు, అండాశయ కేన్సర్లకు ప్రత్యేకంగా చికిత్స చేస్తున్నారు. టార్గెట్ థెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి వైద్య విధానాలతో కొంతమంది జీవితకాలాన్ని పెంచుకోవచ్చు.

ప్రశ్న : కేన్సర్‌కు వ్యాక్సిన్లు ఏవైనా ఉన్నాయా?

మహిళలో సర్వైకల్ (గర్భసంచి ముఖద్వార) క్యానర్ ఎక్కువగా ఉంటోంది. దీనికి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ప్రధాన కారణం. ఈ వైరస్‌వల్ల గర్భసంచి ముఖద్వార కేన్సర్ వస్తోంది. గత ఐదారు సంవత్సరాలుగా దీని నివారణ కోసం వ్యాక్సిన్‌లు తయారు చేస్తున్నారు. ప్రస్తుతం 9 స్ట్రెయిన్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. ఇది చేయించుకోవడం వలన గర్భసంచి ముఖ ద్వారా కేన్సర్ నుండి రక్షణ లభిస్తుంది. అయితే 9 సంవత్సరాల నుండి పెళ్లి చేసుకునే వయసు 21 ఏళ్లలోపు (మొదటి లైంగిక కలయికకు ముందు) గానే ఈ వ్యాక్సిన్‌ను చేయించుకోవాలి. అలా తీసుకుంటే 95 శాతం రక్షణ లభిస్తుంది. అలాగే కాలేయ కేన్సర్ నివారణకు హెపటైటిస్-బి వ్యాక్సిన్ ఉంది. ఈ రెండు వ్యాక్సిన్లను ముందస్తుగా వేయించుకోవడం ద్వారా ఆ భాగాలకు వచ్చే కేన్సర్‌ను నివారించవచ్చు. ప్రభుత్వ ఆసుప త్రులలో కూడా ఈ వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుతున్నారు.

ప్రశ్న : ప్రభుత్వ ఆస్పత్రులలో కేన్సర్ చికిత్సలు ఎలా ఉన్నాయి?

ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు ఉంటున్నాయి. కేన్సర్ నివారణకు శిక్షణ పొందిన పలువురు నిపుణులు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందిస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్‌ఎటిసిఒ కేన్సర్ సెంటర్ ఉంది. అక్కడ ఆధునిక రేడియేషన్ యంత్రాలు, సిటి, పెట్ స్కాన్ సౌకర్యాలు ఉన్నాయి. ట్రైన్డ్ సర్జన్లు, మెడికల్ అంకాలజిస్టులు ఉన్నారు. ఒకప్పుడు కేన్సర్ చికిత్స కోసం మెట్రో నగరాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు జిల్లా కేంద్రాల్లోని ఆస్పత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

ప్రశ్న : కేన్సర్‌కు చికిత్స అంటే ఖర్చుతో కూడుకున్నది కదా !?

ఆర్థిక సహకారం కోరుకునే వారికి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా సహకారం అందిస్తోంది. అలాగే ఇహెచ్ ఎస్‌ను కూడా వినియోగించుకోవచ్చు. ఫండ్ రైజింగ్ చేయడం ద్వారా కొందరికి సహాయం అందుతోంది. అలాగే మా ఆస్పత్రిలో డాక్టర్లం కలిసి 'చేయూత' అనే ట్రస్ట్ ఏర్పాటు చేశాం. బ్లడ్ కేన్సర్లు నయం చేయగల స్థితిలో ఉండి, ఆర్థికంగా స్థోమత లేని వారికి ఆ ట్రస్ట్ ద్వారా వైద్యం చేస్తున్నాం. ఉదాహరణకు లుకేమియాతో బాధపడే చిన్నారులకు ఇలా వైద్యం అందిస్తున్నాం. చిన్న పిల్లలకు మన ప్రాంతంలోనే కనిపించే ఎపిఎంఎల్ అనే కేన్సర్‌కు ఉచితంగా చికిత్స చేస్తున్నాం.

ప్రశ్న : కేన్సర్ రాకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి ?

పొగతాగడం, మద్యపానం మానేయాలి. అధిక కొవ్వు, ప్రాసెస్డ్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ తగ్గించి, తాజా పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. 40 ఏళ్ల తర్వాత రొమ్ము, సర్వికల్ కేన్సర్లకోసం పాప్ స్మియర్ టెస్ట్ చేయించుకోవాలి. 50 సంవత్సరాల పురుషులు ప్రోస్టేట్, పేగు, నోటి కేన్సర్ల కోసం స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇన్ఫెక్షన్ల నివారణకు వ్యాక్సిన్లు వేయించుకోవాలి.

ప్రశ్న : భవిష్యత్తులో కేన్సర్ చికిత్స ఏ దిశగా ఉంటుంది?

భవిష్యత్తులో మాలిక్యులర్, జెనొమిక్ మెడిసిన్ ఆధారంగా వ్యక్తిగత వైద్యం అందుబాటులోకి రానుంది. ఎఐ ఆధారిత వైద్య విధానం ద్వారా కేన్సర్‌ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఇమ్యూనోథెరపీ విస్తతంగా అందుబాటులోకి రానుంది. సర్వికల్ కేన్సర్ మాదిరిగా ఇతర కేన్సర్లకు కూడా వ్యాక్సిన్లు అభివద్ధి చేసే అవకాశం ఉంది.

ప్రశ్న : చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని సంప్రదిస్తూ ఉండాలా?

ఇది చాలా ముఖ్యం. కేన్సర్ చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. చికిత్స పూర్తయిన మొదటి సంవత్సరం ప్రతి మూడు నెలలకోసారి రెండు మూడు సంవ త్సరాలు ప్రతి నాలుగు నెలలకోసారి, నాలుగైదు సంవత్స రా ల్లో ప్రతి ఆరు నెలలకోసారి వైద్యుడ్ని రోగి కలవాల్సి ఉంటుంది.

ప్రశ్న : కేన్సర్ నయమైన తరువాత రోగి ఎటువంటి జీవితాన్ని గడపవచ్చు?

కుటుంబ జీవితాన్ని, సాంఘీక జీవితాన్ని మాములుగా గడపవచ్చు. అన్ని రకాల పనులు చేయవచ్చు. పొగాకు నమలడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటంతోపాటు కొన్ని రకాల ఆహార నియమాలు పాటించడం మంచింది. అదేవిధంగా కేన్సర్ వ్యాధిపైన ప్రజల్లో చైతన్యం పెంచడానికి కృషి చేయాలి. రోగులకు స్ఫూర్తిదాయకంగా ఉంటే బాగుంటుంది.

దివిసీమకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి-మోపిదేవి : బాధ్యతలు చేపట్టిన ఏడాదిలోనే రూ.15 కోట్లతో జల వనరుల శాఖలో అభివద్ధి పనులు చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పులిగడ్డ ఆక్విడెక్టు ద్వారా దివిసీమకు సాగునీరు విడుదల చేశారు. మోపిదేవి వార్పులో ఎల్.ఎఫ్.ఆర్ వద్ద గేట్లకు పూజలు చేసి నీటిని విడుదల చేసి కష్ణమ్మకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిగడ్డ ఆక్విడెక్టు రూ.కోటీ 30 లక్షలతో సమగ్ర అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి నాబార్డ్ ద్వారా రూ.36 కోట్లు మంజూరుకు కషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చే వేసవి నాటికి అన్ని పనులు పూర్తి చేసేందుకు కషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తూర్పు కష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, చల్లపల్లి, నాగాయలంక డీసీ చైర్మన్లు నిడమానూరు దిలీప్ కుమార్, బండ్రెడ్డి మల్లికార్జునరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విల్సన్ సేవలు మరువలేనివి : సిపిఎం

ప్రజాశక్తి - పామర్రు : సీనియర్ సిపిఎం నాయకులు కార్మిక, కర్షక,సామాజిక ఉద్యమాల నేత ముళ్ళపూడి విల్సన్ సంస్మరణ సభ సోమవారం చాట్లవానిపురంలోని ఆయన స్వగృహంలో జరిగింది. పామర్రు సిపిఎం మండలం కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సభలో ముఖ్యఅతిథిగా సిపిఎం సీనియర్ నాయకులు బిఆర్.తులసీరావు హాజరై మాట్లాడుతూ పట్టిన జెండా చివరివరకు విడవకుండా పార్టీలో కొనసాగిన విల్సన్ జీవితం నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రస్తుత పాలకులు కులాల, మతాల పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.వివక్షలకు వ్యతిరేకంగా విద్యా, ఆరోగ్యం, సంస్కృతి, శాస్త్ర, సాంకేతికతలో ప్రగతిని ప్రజలకు అందుబాటులోకి తేవడం ప్రధాన ఎజెండాగా సిపిఎం ముందుకు సాగుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ పార్టీకి విల్సన్ లేని లోటు పూడ్చలేనిదని, ఆయన సేవలు మరువలేనివని, ఆయన ఉద్యమ పోరాటాల బాటను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు నాయకుడునీలి పాపారావు, కేవిపిఎస్.జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజేష్, చాట్లవానిపురం శాఖ కార్యదర్శి చాట్ల రాంబాబు, సిపిఎం నాయకులు శీలం నారాయణ, బరిగేల భీమేశ్వరరావు, వేముపెదబాబు, విల్సన్ కుమారుడు జ్యోతి బస్ , కుమార్తె జెన్ని తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న తులసిరావు

సమస్యలపై కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు : మున్సిపాల్టీలోని ఇంజనీరింగ్, ఇతర విభాగంలో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మికులంద రికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. 4న విజయవాడలో జరగ నున్న ధర్నాకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బలగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న కార్మికులు

9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : ఓలా, ఊబర్, ర్యాపిడ్ రేట్లు పెంచాలని, ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆటో, మోటార్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతూ సోమవారం ప్రభాస్ కాలేజీ ఆటో స్టాండ్ వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులకు భంగం కలిగించే పద్ధతులో వ్యవహరించడం సరైంది కాదన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయని పక్షంలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు పడాల గణేష్ (చిన్న) షేక్.సర్దార్ బి.కుమార్, ఎన్,రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల విలీనంతో నష్టం

ప్రజాశక్తి - విస్సన్నపేట : 117 జీవో వల్ల విద్య వ్యవస్థలో జరుగుతున్న విలీనం విద్యార్థులకు చాలా నష్టదాయకమని సిపిఎం విస్సన్నపేట మండల కార్యదర్శి నాగరాజు సిపిఎం మండల కమిటీ సభ్యులు మేకల జ్ఞానరత్నం కరెడ్ల ధనలక్ష్మి సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. విస్సన్నపేట బీసీ కాలనీలో 34 సంవత్సరాల నుంచి ఉన్న స్కూలును విలీనం చేయటం వల్ల 39 మంది విద్యార్థులకు 9 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. వేమిరెడ్డిపల్లి గ్రామంలో వేమిరెడ్డిపల్లి మెయిన్ రెండు స్కూలును హైస్కూల్లోకి విలీనం చేయటం వల్ల ఒకటి నుండి పదో తరగతి వరకూ ఒకే చోట విద్యాబోధన ప్రారంభమైంది. దానిలో ఒకటి నుండి ఐదో తరగతి వరకు మోడల్ స్కూల్ గానూ ఆరు నుండి పదో తరగతి వరకు హైస్కూల్ గానూ ఏర్పాటు చేశారు. కానీ అక్కడ ఒకటి నుండి ఐదో తరగతి వరకు ఉపాధ్యాయులే లేరని కౌన్సెలింగ్‌లోకి వచ్చిన ఉపాధ్యాయులు కూడా వెనుదిరిగి వెళ్లారని ప్రస్తుతం విద్యార్థులకు తరగతి గదులు మాత్రమే ఉన్నాయని ఉపాధ్యాయులు లేనందువల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని విస్సన్నపేట మండల తహశీల్దార్ కె.లక్ష్మి కళ్యాణికి వినతిపత్రం అందజేశారు.

పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రభుత్వ పాఠశాలల్లో శానిటేషన్ కార్మికులకు, నైట్ వాచ్మెన్‌కు పెండింగ్ జీతాలు విడుదల చేయాలని కోరుతూ ఇబ్రహీం పట్నం మండలం విద్యా శాఖ కార్యాలయం వద్ద ఇబ్రహీంపట్నం మం డలం విద్యాశాఖాధికారి సిహెచ్ పుష్పల తకు సిఐటియు బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బాత్రూం రూమ్స్, క్లాస్ రూమ్స్ శుభ్రం చేస్తున్న స్కూల్ శానిటేషన్ వర్కర్స్‌కి తక్షణమే 5 నెలల జీతాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సిఐటియు ఉపాధ్యక్షులు కె.రాజేశ్వరి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కూల్ శానిటేషన్ వర్కర్స్, నైట్ వాచ్ మెన్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు ఎల్.ఈశ్వరి, టి.అప్పమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

చేనేత కులాలకు సామాజిక న్యాయం చేయాలి

ప్రభుత్వానికి అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం విజ్ఞప్తి

విజయవాడ : 6 శాతం పైగా ఉన్న చేనేత కులాల అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు వెయ్యాలని అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ సత్యనారాయణ, సూరేపల్లి రవికుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం గాంధీనగర్ లోని బ్రాంచి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికంగా వెనుకబడిన చేనేత కులాలను ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలిచ్చి ఆదుకోవాలన్నారు. పద్మశాలి కార్పొరేషన్‌కు తగనన్ని నిధులు మంజూరు చేయాలని, దాంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరించే విధంగా కఠినంగా అమలు చేయాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ చేనేత కులాల వారు ఆర్థిక వెనుకబాటుతనం వల్ల ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనే పరిస్థితులు లేనందున వారికి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు, శాసనమండలి, రాజ్యసభల్లోనూ, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన పద్మశాలి, ఇతర చేనేత కులాల వారికి అవకాశం కల్పించి సముచిత సామాజిక న్యాయం చేయాల్సిందిగా కోరారు. అమరావతి, సింహాచలం దేవస్థానాలలో పద్మశాలి అన్నసత్రాలకు స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కలిమిశ్రీ, చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పద్మశాలి సంక్షేమ సంఘం నాయకులు

బకాయిలను చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జివి.రంగారెడ్డి

ప్రజాశక్తి - విసన్నపేట : సాంస్కృతిక సంస్థలకు, సమాజాలకు, కళాకారులకు సంవత్సరాల తరబడి పేరుకుపోయిన బకాయిలను వెంటనే చెల్లించాలని మండల కళాకారుల సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ సమస్యపై అతి త్వరలో మరోసారి ప్రభుత్వానికి వినతిపత్రం అందించాలని సమావేశం నిర్ణయించింది. మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామంలో ప్రజానాట్యమండలి (పి.ఎన్.ఎం.) ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాకారుల సమావేశం పి.ఎన్.ఎం. జిల్లా సహాయ కార్యదర్శి పంబి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడారు. కళారంగమే ప్రధాన జీవన వనరుగా బతుకుతున్న కళాకారులకు ఏడు, ఎనిమిదేళ్లుగా బిల్లులు పెండింగ్‌లో పెట్టడం పట్ల ఆవేదన వ్యక్తంచేశారు. పి.ఎన్.ఎం. మండల కమిటీ అధ్యక్షుడిగా కె.వసంతరావు, కార్యదర్శిగా కె.ఏసుపాదం, బొల్లెపోగు రజనీకాంత్, కె.పున్నమయ్య, ఆరెంపుల కోటయ్య సభ్యులుగా నూతన కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పి.ఎన్.ఎం తిరువూరు రూరల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.ఏసుపాదం, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.బెంజిమన్, ముత్తయ్య తదితరులు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు సహా కళాకారులు పాటలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు.

సామ్‌సంగ్ ఫోల్డబుల్స్ బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భావితరపు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను జూలై 9న సామ్‌సంగ్ విడుదల చేయనుందని సంస్థ ప్రతినిధి ఎస్.రాజ్ కుమార్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త ఏఐ శక్తితో వస్తాయన్నారు. వీటికి అద్భుతమైన హార్డ్‌వేర్ మద్దతు అందిస్తుందని ఈ ఫోల్డబల్స్‌ను విడుదల చేయటానికి ముందుగానే, కస్టమర్‌లు రూ.2వేలు టోకెన్ మొత్తాన్ని చెల్లించడం ద్వారా తదుపరి తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా రిజర్వ్ చేసుకోవచ్చని తెలిపారు.

మహా టీవీ కార్యాలయంపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : హైదరాబాదులో మహాటీవీ ప్రధాన కార్యాలయంపై శనివారం జరిగిన దాడిని నిరసిస్తూ జగ్గయ్యపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కు, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సిఐకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఏపీడబ్ల్యూజే నాయకుడు ముత్యాల సైదేశ్వర రావు, సీనియర్ పాత్రికేయులు టిఎల్ఎన్ ఆచార్యులు మూర్తి, యలదండి శ్రీనివాస రావు, జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్అడహాక్ కమిటీ సభ్యులు. అల్లి రవిచంద్, మైలా విజయపాల్, ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్కే నజీర్ మీరా, చింత శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యురాలిగా షేక్ జాహిదా

ప్రజాశక్తి - నందిగామ : ఎస్.ఎఫ్.ఐ ఆల్ ఇండియా కమిటీ సభ్యురాలిగా నందిగామ చెందిన షేక్ జాహిదా నియమితుల య్యారు. కంచికచర్ల కు చెందిన జహీదా జగ్గయ్యపేట ఎస్ .జి .ఎస్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడెడ్ విద్యాసంస్థలన్ని ప్రైవేటు చేస్తున్న సందర్భంలో నందిగామ కె.వి.ఆర్ కాలేజి, జగ్గయ్యపేట ఎస్. జి.ఎస్ కాలేజీ, ఎస్ .జి .ఎస్. కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో ఎయిడెడ్ కొనసాగించాలని ఎస్.ఎఫ్.ఐ చేస్తున్న ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. తర్వాత ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలుగా జిల్లా గర్ల్స్ కన్వీనర్‌గా కొనసాగారు. ఈనెల 27 నుంచి 30 తేదీ వరకు కేరళలో జరిగిన జాతీయ మహాసభల్లో ఆలిండియా కమిటీ సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హాకర్లకు అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థానం కనకదుర్గ నగర్ వద్ద చిరు వ్యాపారులను రాత్రికి రాత్రే తొలగించడం వలన వారి జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి వ్యాపారానికి వెంటనే అనుమతి మంజూరు చేయాలని, లేనట్లయితే ప్రత్యామ్నాయ స్థలం కేటాయించే వరకు వారి వ్యాపారాలను కొనసాగించుటకు అనుమతి మంజూరు చేయాలని సిపిఎం ఫ్లో లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు ఆయన నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) డాక్టర్ డి.చంద్రేఖర్‌కు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సదరు బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ చిరు వ్యాపారులు అందరికీ ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించే వరకు కనకదుర్గ నగర్ ప్రాంతంలోనే వ్యాపార నిర్వహణకు అనుమతి మంజూరు చేయాలని కోరారు. చిరు వ్యాపారులతో కలిసి శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఈవో శీను నాయక్‌ను కూడా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సత్యబాబు, తదితరులు

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు 17వ వార్డు పరిధిలోని సాయి రాఘవ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సామాజిక కార్యకర్త ఎం.రాంప్రదీప్ నగర పంచాయతీ కమిషనర్ మనోజకు, చైర్‌పర్సన్ కె.నిర్మలకు సోమవారం వినతిపత్రం అందజేశారు. రహదారులు సక్రమంగా లేవని, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు నిల్వ ఉంటుందని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాం ప్రదీప్ విజ్ఞప్తి చేశారు. వార్డులో పర్యటించి, సమస్యలను అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్, చైర్ పర్సన్ చెప్పినట్లు ఆయన తెలిపారు.

ఇబ్రహీంపట్నం క్రైమ్ ఎస్ఐగా శ్రీనివాస్ బాధ్యతలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గతంలో ఇబ్రహీంపట్నంలో క్రైమ్ ఎస్ఐగా పనిచేసిన సేనాపతి శ్రీనివాస్ మరల ఇబ్రహీంపట్నం క్రైమ్ ఎస్ఐగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సేనాపతి శ్రీనివాస్‌కు గతంలో పలు ప్రతిష్టాత్మక కేసులు ఛేదించిన అనుభవం ఉంది. ఉన్నతాధికారుల ప్రశంసలతో పాటు, ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్నారు. ఈయన ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లి సింగ్‌నగర్, గవర్నర్ పేట పోలీస్ స్టేషన్లలో లా అండ్ ఆర్డర్లో పనిచేశారు. ఈయన వెళ్లినప్పటి నుండి ఇబ్రహీంపట్నం క్రైమ్ ఎస్ఐ లేకపోవడంతో ప్రస్తుత సిఐ చంద్రశేఖర్ ఉన్నతాధికారులతో మాట్లాడి పట్టుబట్టి సేనాపతి శ్రీనివాస్‌ను క్రైమ్‌కు తీసుకొచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పశ్చిమ ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంక్ వద్ద బంకు లోపల నుండి వస్తున్న ప్లాటినా ద్విచక్ర వాహనాన్ని జాతీయ రహదారిపై హైదరాబాదు వైపు నుండి వస్తున్న డ్యూక్ ద్విచక్ర వాహనం ఆదివారం రాత్రి అతి వేగంగా ఢీకొంది. అతివేగంగా డ్యూక్ ద్విచక్ర వాహనంపై వచ్చి ప్లాటినా ద్విచక్ర వాహనాన్ని ఓ యువకుడు ఢీకోట్టాడు. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్లాటినా వాహనం గల వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తుంది. హైదరాబాద్ వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనం డ్యూక్ పై ఉన్న వ్యక్తి అతివేగంగా వస్తు బైక్ పెట్రోల్ బంక్ ఉండి వస్తున్న వాహనాన్ని ఢీకొన్నాడు. అతను సుదూరం నుండి అతివేగంగా వస్తు, ప్రమాదకర స్థాయిలో వాహనాన్ని నడుపు తున్నాడని అతని వెనుక వచ్చిన కార్ల డ్రైవర్లు చెప్పారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు యువకులను హాస్పిటల్‌కి తరలించారు.

సైన్స్ ఉపాధ్యాయిని ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్‌లో సోమవారం (నాచురల్ సైన్సు) ఉపాధ్యాయిని డి.నిర్మల ఉద్యోగ పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.హేమలత నిర్మల బోధనా సామర్థ్యానికి మంచి గుర్తింపు లభించిందని, వారి నిరాడంబరతలో ఆదర్శవంతురాలని, తోటి ఉపాధ్యాయులతో, విద్యార్థులతో మంచి విద్యా కుటుంబంగా భావిస్తారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎమ్‌సి చైర్ పర్సన్ ఎస్కె బాజ్జీ డ్రాయింగ్ ఉపాధ్యాయులు లక్ష్మణ్ బాబుతో పాటు ఎస్కె రిజ్వానా పాల్గొన్నారు.

7న మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - గుడివాడ : జూలై 7న గుడివాడలో జరిగే కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ 3వ జిల్లా మహా సభను జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. సోమవారం సాయంత్రం స్థానిక ది గుడివాడ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కెవి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహా సభ గుడివాడ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం నుంచి శరత్ థియేటర్ మీదుగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వచ్చి మహా సభను నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభకు జిల్లా వ్యాప్తంగా 25 మండలాలలోని ప్రతినిధులు, కార్మికులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) అధ్యక్షులు రాజులపాటి బాబ్జీ, తాపీ యూనియన్ గౌరవాధ్యక్షులు మండలి సత్యనారాయణ, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు, ది గుడివాడ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఓలేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

రంగనాథ్‌కు నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి : టిడిపి వీర అభిమాని వేములపల్లి రంగనాథ్‌కు ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. ఇటీవల రంగనాథ్ ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ మోపిదేవి మండలంలోని పెదప్రోలు పంచాయతీలో గల శివరామపురం (కొత్తూరు) లోని గృహంలో సోమవారం సాయంత్రం రంగనాథ్ సోదరుడు వేములపల్లి రఘునాథ్, కుమారుడు లిఖిత్ సాయి లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తొలుత రంగనాథ్ చిత్రపటానికి విక్కుర్తి శ్రీనివాస్ పూలమాలలతో నివాళులు అర్పించారు. వేములపల్లి శ్రీహరి, కిషోర్, మిలటరీ శ్రీను, ప్రముఖ జర్నలిస్టు బాల దుర్గా రామ ప్రసాద్ పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి : ఆర్‌డిఒ

మాట్లాడుతున్న ఉయ్యూరు ఆర్డీవో బి. హేలా షారోన్

ప్రజాశక్తి-ఉయ్యూరు : మహిళా ప్రజాప్రతినిధులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని స్వతంత్రంగా పనిచేసి ప్రజా సేవలో ఎవ్వరికి తీసిపోమని నిరూపిం చుకుని పేరు ప్రఖ్యాతులు గడించాలని ఉయ్యూరు ఆర్డీవో బి. హేలా షారోన్ అన్నారు. మండలపరిషత్ కార్యాలయ ఆ వరణలో కంకిపాడు, పెనమలూరు, తోట్లవల్లూరు, పమిడిముక్కల మండలాలకు చెందిన మహిళా సర్పంచ్లకు మూడురోజుల పాటు జరిగే శిక్షణ తరగతులను సోమవారం ఆర్డీవో ప్రారంభించారు. ఈసందర్భంగా మహిళా సర్పంచ్లనుద్దేశించి మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలను అలవరు చుకుని స్వతంత్రంగా పనిచేయాలని సూచించారు. రాజకీయంగా ఎదగడానికి సర్పంచ్ పదవి ఎంతో దోహద పడుతుందని, మంచిరాజకీయ వేత్తగా రాణించడానికి సర్పంచ్ తొలిమెట్టుగా ఉంటుందన్నారు. ప్రజల సమస్యలు దగ్గరగా ఉండి తెలుసుకునే అవకాశం సర్పంచ్లకు ఉందని, మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ ఎవరికీ తీసిపోమని నిలుస్తున్నారని, మూడు రోజులపాటు శిక్షణ పొంది మ ంచి ప్రజాప్రతినిధులుగా ఎదగాలన్నారు. ఈకార్యక్రమలో ఎంపీడీవో జీఎస్వి శేషగిరిరావు, ఎల్. శివశంకరరావు, బి.అశోక్, జి.సుధా ప్రవీణ్, ఎ.కిరణ్మయి పాల్గొని శిక్షణ నిచ్చారు.

వెంకటరమణకు అభినందనలు

వెంకటరమణను అభినందిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

ప్రజాశక్తి-పమిడిముక్కల : చొరగుడి గ్రామ కార్యదర్శిగా తాళ్లూరు వెంకటరమణ మంచి నిబద్ధతతో పనిచేశారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం వెంకటరమణ పదవి విరమణ సభ చొరగుడి గ్రామంలో సోమవారం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ వెంకటరమణ ఉద్యోగ బాధ్యతల్లో మంచి పేరుప్రఖ్యాతులు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చొరగుడి గ్రామ సర్పంచ్ల కందిమల్ల పూర్ణకుమారి, మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, ఎండిఒ సీతారామరాజు, పిఒపిఆర్డి వెంకటేశ్వరావు, టిడిపి నాయకులు జక్క శ్రీనివాసరావు, కందిమల్ల సుబ్రహ్మణ్యం, చొరగుడి ఎంపీటీసీ సభ్యులు మరియ దుర్గారావు, వైసిపి నాయకులు గురువిందపల్లి వంశీ, కొడమంచిలి మహేష్, అక్కినేని సతీష్ పాల్గొన్నారు.

శ్రీ మ్యూజిక్ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఇస్కాన్ సంస్థ నిర్వహించే రథయాత్రలో భాగంగా తెనాలిలో ఆదివారం జరిగిన రాథ్ ఫెస్ట్-2025 స్టేట్ లెవల్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) మ్యూజిక్ ఇనుస్ట్రుమెంట్ (కీ బోర్డ్) పోటీల్లో ఉయ్యూరుకు చెందిన శ్రీ మ్యూజిక్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు విశేష ప్రతిభకనపరచి పలుబహుమతులు గెలుచుకున్నారు. కీబోర్డు పోటీలో సీనియర్ విభాగంలో నారెపాలెం సాయి రాఘవ ప్రథమ, మైథిలి మిత్ర తతీయ బహుముతులు సాధించారు. జూనియర్ విభాగంలో ధూళిపూడి భవన్ క్రాంత్ ద్వితీయ, లక్ష్మిశెట్టి లాస్య ప్రియ సోలో ఒకల్ విత్ ఇనుస్ట్రుమెంట్ తతీయ బహుమతి గెలుచుకున్నారు. సబ్జూ నియర్ విభాగంలో వక్కపట్ల గగన్ సూర్య ఇనుస్ట్రుమెంట్ అండ్ ఒకల్ ద్వితీయ, త తీయ బహుమతులు, ఏనుగుదాటి దాన్య హేమ కీ బోర్డులో ద్వితీయ బహుమతి సాధి ంచింది. గ్రూప్ మ్యూజిక్ ఇనుస్ట్రుమెంట్ (కీ బోర్డు) విభాగంలో సాయి రాఘవ, భవన్ క్రాంత్, సూర్య లాస్యప్రియ, గగన్ సూర్య ప్రతీక్, కార్తీక్ ప్రథమ బహుమతి సాధించ గా క్లాసికల్ డ్యాన్స్, ఫ్రీ స్టైల్ డ్యాన్స్ విభాగంలో మథిలి మిత్ర ప్రథమ బహుమతి సా ధించి పలువురి ప్రశంశలు పొందారు. వారికి ఇనిస్టిట్యూట్ మాస్టర్ ధూళిపూడి శేషగిరిరావు అభినందనలు తెలిపారు.

లైసెన్స్ డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : లైసెన్స్ కలిగిన అధీకత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, పంట చేతికి వచ్చేవరకు విత్తనాలు కొనుగోలు చేసిన రసీదును భద్రపరచాలని మండల వ్యవసాయ అధికారి కె మురళీకృష్ణ రైతులకు సూచించారు. చల్లపల్లి మండలంలోని గోడౌన్లను, విత్తనాల దుకాణాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. స్టాకు వివరాలు అప్ డేట్ చేసి సూచిక బోర్డుపై ప్రదర్శించాలని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు నిర్దేష్ట ప్రొఫార్మాలో రసీదు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. విత్తనాలకు కృత్రిమ కొరత సష్టించరాదని,, ఎమ్మార్పీ రేట్లు కన్నా అధిక ధరలకు అమ్మ రాదని అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వికాయదారులపై విత్తన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం ఘంటసాల పాలెంలోని చిన్న దళితవాడలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి దేవిప్రసాద్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సభలో దేవిప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగమే సర్వోన్నతం అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ భారత రాజ్యాంగంపై చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంలో ఆయన గుర్తుచేశారు. అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. పతి ఒక్కరూ ఆయన ఆలోచనా విధానాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. నూతనంగా నిర్మించిన విగ్రహ ప్రాంగణంలో జెండా దిమ్మెను ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ దోనె రజని అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏపీ న్యాయశాఖ జాయింట్ సెక్రటరీ వెలగలపల్లి వెంకటేశ్వరరావు, ఏబీఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వంతగాని రమేష్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, కష్ణా మిల్క్ యూనియన్ సభ్యుడు వేమూరి సాయి వెంకటరమణ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉప్పులేటి దేవిప్రసాద్

వరి నాట్లు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : బంగాళాఖాతంలో పడిన అల్పపీడనంతో కురుస్తున్న వర్షాలతో వాతావరణం అనుకూలంగా ఉండటంతో మొవ్వ మండలంలో సోమవారం నుంచి వరి నాట్లు ప్రారంభమైయ్యాయి. జూన్ మొదటి వారంలో వరి నారు మడులుపోసిన రైతులు నాట్లు ప్రారంభించారు. వరి నారు తీసి నాటు వేసినందుకు ప్రారంభంలోనే ఎకరానికి నాలుగు నుంచి 5 వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. మండలంలో పెడసనగల్లు ,భట్లపెనుమర్రు, అయ్యంకి, కూచిపూడి, కొండవరం, మొవ్వ, నిడుమోలు తదితర ప్రాంతాలలో నాట్లు వేస్తున్నారు.

ఐడిసి సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఉత్తరాల బట్వాడా వేగవంతం, సేవల మెరుగే లక్ష్యంగా తపాలాశాఖ ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ల (ఐడీసీ) విధానాన్ని తీసుకొచ్చిందని మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగా తొలిదశలో దేశవ్యాప్తంగా 638 కేంద్రాలను గుర్తించిందనీ, ఈ విధానం సోమవారం నుంచి అమల్లోకి రానుందన్నారు. రీజనల్ ఆఫీస్ విజయవాడ వారి ఆదేశాలు మేరకు మచిలీపట్నం తపాలా విభాగంలో మచిలీపట్నం హెడ్ ఆఫీస్‌లో నూతనంగా సోమవారం మచిలీపట్నం ఐడిసీను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా మచిలీపట్నం అర్బన్, మచిలీపట్నం రూరల్, పెడన, గూడూరు మండలాలలోని వివిధ గ్రామాలకు నేరుగా మచిలీపట్నం నుండి ఉత్తరాల బట్వాడా జరుగుతుందన్నారు. ఉత్తరాల బట్వాడాను ఆదివారాలు, పండుగలు, సెలవు రోజుల్లో కూడా ప్రయోగాత్మకంగా అందించ నున్నట్లు తెలిపారు. పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారుల సంక్షేమానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-అవనిగడ్డ : వినియోగదారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సిబిఎం చింతా సత్యనారాయణమూర్తి తెలిపారు. సోమవారం అవనిగడ్డలో గోదావరి కష్ణ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నూతన బ్రాంచ్‌ని అవనిగడ్డలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తమ సొసైటీలో డిపాజిటర్లకు అత్యధిక వడ్డీతో పాటు చిన్న మధ్య తరహా వ్యాపారులకు తక్కువ వడ్డీతో కూడిన రుణాలు అందించడమే లక్ష్యంగా సొసైటీని స్థాపించినట్లు తెలిపారు. తమ సంస్థలో బంగారంపై రుణాలతోపాటు లాకర్ సదుపాయం అందిస్తున్నామని తెలిపారు. చిన్న మధ్య తరహా వ్యాపారులు కాల్ మనీ బారిన పడకుండా వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలనే ముఖ్య ఉద్దేశంతో సొసైటీని స్థాపించినట్లు తెలిపారు. ఉమ్మడి కష్ణాలో 12 బ్రాంచ్ లు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరి కృష్ణ కోపరేట్ సొసైటీ చల్లపల్లి బ్రాంచ్ మేనేజర్ బుద్దు మోహన్ కృష్ణ, కిషోర్ అవనిగడ్డ మేనేజర్ నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎస్ఆర్ నిధుల మంజూరుకు అంచనాలు తయారు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని వివిధ అభివద్ధి పనులకు సంబంధించి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు మంజూరుకు అంచనాలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన స్మార్ట్ ఆంధ్రా ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) డాక్టర్ ఎన్ నరేష్ తో కలసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో (సిఎస్ఆర్) నిధులు మంజూరుపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పన, రక్షిత మంచినీటి పథకాలకు అవసరమైన మరమ్మతులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్లు, వినికిడి పరికరాలు, వాకర్లు తదితర అవసరమైన ఉపకరణాలు, మున్సిపాలిటీలకు చెత్తను తరలించే ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్లు వంటి అవసరాల కోసం ఆయా శాఖల అధికారులు అంచనాలను రూపొందించి నివేదిక సమర్పించాలని సూచించారు. నివేదిక తయారీలో ప్రాధాన్యత పనులను దష్టిలో ఉంచుకొని తయారు చేయాలన్నారు. ప్రస్తుతం కొన్ని శాఖలు నిధులు మంజూరు కోరుతూ పనులను ప్రతిపాదించాయని, అయితే ప్రాధాన్యత గల పనులను సూచిస్తూ సవరించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. సిపిఓ ఎస్ భీమరాజు, డీఈఓ పీవీజే రామారావు, సమగ్ర శిక్ష ఏపీసీ కుముదిని సింగ్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : తారకరామ తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మమత వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తారకరామ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు మెరుగుమాల బ్రహ్మయ్య, సభ్యులు సూరిబాబు, రామలక్ష్మి, రమాదేవి, వరలక్ష్మి, నాగరాజు, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్ టెన్నిస్‌లో ఆరోన్, వైశాలికి స్వర్ణ పతకం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హర్యానాలోని పంచాకులలో 26 నుండి 30 వరకు జరిగిన 20వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు స్వర్ణ పతకం కైవసం చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. మిక్సిడ్ డబల్స్ విభాగంలో ఎస్.ఆరోన్ రోనల్ డిన్ హో (అనంతపురం), ఏ. శ్రీ వైశాలి (కృష్ణాజిల్లా)ల జోడి స్వర్ణ పతకం సాధించినట్లు పేర్కొన్నారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ ఛాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్ బాలుర, బాలికల జట్లు ప్రాతినిత్యం వహించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణ పతకం సాధించిన క్రీడాకారులను అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు అభినందనలు తెలిపారు.

లిఫ్టింగ్ పోటీల్లో పిబి సిద్ధార్థకు స్వర్ణ, రజిత పతకాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ పి.బి.సిద్ధార్థ కళాశాల విద్యార్థులు ఢిల్లీలోని రోహిణిలో మే 29 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పలు స్వర్ణ, రజత పతకాలు సాధించారు. 160 కిలోల డెడ్ లిఫ్ట్ విభాగంలో బీఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థి ఐ.నాగ శివరామస్వామి స్వర్ణపతకం సాధించగా, బీకాం ప్రథమ సంవత్సరం విద్యార్థి ఏ.సిహెచ్.రామకష్ణ 172.5 కిలోల డెడ్ లిఫ్ట్ విభాగంలో రజత పతకం గెలుచుకున్నాడు. బీసీఏ ఫైనల్ విద్యార్థిని ఎం.సుదేష్ణ బాలికల డెడ్ లిఫ్ట్ 80 కిలోల విభాగంలో స్వర్ణపతకంతో పాటు 160 కిలోల పవర్ లిఫ్టింగ్‌లో రజతపతకం సాధించి సంచలనం సృష్టించింది. ఈ సందర్భంగా విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, క్రీడల విభాగాధిపతి డాక్టర్ టీవీ బాలకృష్ణారెడ్డి, జిమ్ ఇన్ స్ట్రక్టర్ శ్యామ్ అభినందించారు.

బుడమేరు గండ్లు పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గత ఏడాది బుడమేరు వరదకు గండ్లు పడిన ప్రాంతంలో సోమవారం జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో కలిసి పరిశీలించారు. గత ఏడాది బుడమేరు వరదకు గండ్లు పడిన ప్రాంతంలో నిర్మించిన సీసీ వాల్‌ను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో నాడు తాత్కాలికంగా పూడ్చిన 3 గండ్లు కలుపుతూ రూ.23 కోట్లతో సిసి వాల్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. సీజన్ మొదలయ్యేలోగా సిసి వాల్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. వెలగలేరు వద్ద రెగ్యులేటర్ గేట్లు మార్చి రూ.1.8 కోట్లతో కొత్త గేట్లను అమర్చినట్లు తెలిపారు. బుడమేరు గట్టు పటిష్టత కోసం వెలగలేరు నుండి ఈలప్రోలు వరకు 7 కిలో మీటర్ల పొడవున గ్రావెల్ రోడ్డు నిర్మాణం కూడా చేపట్టామని తెలిపారు. ఎనికేపాడు నుండి కొల్లేరు వరకు 57 కి.మీ పొడవున బుడమేరు డ్రైన్ పూడికతీత పనులు జరుగుతున్నాయి. కొల్లేరు నుండి ఉప్పుటేరు మీదుగా బుడమేరు డ్రైన్ నీరు సముద్రంలోకి పోయేలా రూ.9 కోట్లతో డీసిల్టింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎనికేపాడు యూటి సామర్థ్యాన్ని 4 వేల క్యూసెక్కుల నుండి 20 వేల క్యూసెక్కులకు పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గుత్తేదారునికి జరిమానా

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో యాత్రకులు సమర్పించే కొబ్బరికాయ చెక్కలు పోగు చేసుకునే కాంట్రాక్టర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ.25వేలు జరిమానా విధించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనా నాయక్ ప్రకటన విడుదల జారీ చేశారు. ఆలయంలో గత నెల రోజుల్లో సెక్యూరిటీ, శానిటేషను, టోల్ గేట్,క్లోక్ రూమ్, కొబ్బరికాయ చెక్కల కాంట్రాక్టర్లకు రూ.25వేలు చొప్పున జరిమానా విధించి, వారి డిపాజిట్ సొమ్ములో మినహాయించి, దేవస్థానం అధికారిక రసీదు అందించే ఏర్పాటు చేశారు.

మానసిక ఆరోగ్యానికి ప్రాముఖ్యతనివ్వాలి

ఇండ్లాస్ హాస్పిటల్స్ ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ, పీడీసీపీ కోర్సులు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిచే ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికీ ప్రతి ఒక్కరూ ప్రాముఖ్యతనివ్వాలని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. ప్రజలందరూ మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే వికసిత భారత్ లక్ష్యం సిద్ధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలోని ఇండ్లాస్ హాస్పిటల్స్ నందు ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ, పీడీసీపీ కోర్సులను ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కోర్సుల్లో చేరిన అభ్యర్థులకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ప్రసంగిస్తూ మానసిక రుగ్మతలను సైతం ఆరోగ్య సమస్యలుగానే పరిగణించి చికిత్సనందించాలని సూచించారు. మానసిక వైద్య సేవలను మరింత విస్తతం చేసి, సంపూర్ణ ఆరోగ్య భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 80 శాతం మంది మానసిక సమస్యలతో బాధపడుతుండగా, మన రాష్ట్రంలో ఈ సంఖ్య 76.22 శాతంగా ఉందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ. 1100 కోట్లను మానసిక ఆరోగ్యానికి కేటాయించిందని పేర్కొన్నారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని ధర్మవరం పట్టు శాలువతో సత్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ తను రచించిన సత్యకాలం పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ, ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్లినికల్ సైకాలజీ కోర్సులకు సంబంధించిన బ్రోచర్లను గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, ఇండ్లాస్ హాస్పిటల్స్, క్లినికల్ సైకాలజీ విభాగం డైరెక్టర్లు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్ ఇండ్ల, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోర్సులను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న త్రిపుర గవర్నర్

భారాలు మోపడంలో రెండు పార్టీలు పోటీ

ప్రజాశక్తి - విజయవాడ : నగరాభివృద్ధి–సంక్షేమం పట్టించుకోకుండా, ప్రజలపై భారాలు మోపడం, నిధులు రాబట్టలేకపోవడం, అస్తవ్యస్త కౌన్సిల్ నిర్వహణ తదితర పలు అంశాల్లో కౌన్సిల్‌లోని అధికార వైసిపి, రాష్ట్రంలో అధికారంలో ఉండి, విఎంసిలో ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న టిడిపి, ఈ రెండు పార్టీలు కూడా ఒకే తానులో ముక్కలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. విఎంసిలోని తన చాంబర్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎం ప్రజలపక్షాన నిలబడి కౌన్సిల్ లోపల, బయట నికరంగా పోట్లాడుతుందన్నారు. అద్దె విలువ ఆధారంగా పన్నుల విధానాన్ని వదిలేసి, చట్ట విరుద్ధమైన ఆస్తి విలువ ఆధారంగా ఏడాదికి 15 శాతం చొప్పున పెంచుతూ గడిచిన ఈ నాలుగేళ్ల కాలంలో నగర ప్రజలపై వందల కోట్ల భారాన్ని వైసిపి ప్రభుత్వం మోపగా, అది చాలదన్నట్లుగా నేటి టిడిపి కూటమి ప్రభుత్వం 20 శాతం తగ్గకుండా ఆస్తి పన్ను పెంపు సర్వే పేరుతో నగర ప్రజలపై రూ. 40 కోట్లు భారం మోపారన్నారు. నగరంలోని 23.54 కిలోమీటర్ల పరిధిలో 19 ప్రధాన రహదారులు, వాటి వెంబడి లైటింగ్, డివైడర్లు, పార్కింగ్ తదితర నిర్వహణా కాలాన్ని పది సంవత్సరాలు పాటు రూ. 44కోట్లకు ప్రైవేట్ కాంటాక్ట్స్ సంస్థలకు అప్పగించడానికి తీర్మానాలు ఆమోదించడం కోసం వైసిపి, టిడిపి ప్రయత్నం చేయడం జరిగిందని, అయితే చివరి నిమిషంలో ఈ అంశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయనందున సదరు కాంట్రాక్టర్లు ఎవరూ కూడా వర్క్స్ చేసేందుకు ముందుకు రాని పరిస్థితి విఎంసిలో నెలకొన్నదన్నారు.

న్యూగో ఇంటర్‌సిటీ ఎలక్ట్రిక్ బస్సులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : న్యూగో, గ్రీన్‌సెల్ మొబిలిటీ ఆధ్వర్యంలో, ప్రముఖ ప్రీమియం ఎలక్ట్రిక్ ఇంటర్‌సిటీ బస్ బ్రాండ్, దేశవ్యాప్తంగా పైగా ఇంటర్‌సిటీ ఎలక్ట్రిక్ మార్గాలను విస్తరించడం ద్వారా ఓ ముఖ్యమైన మైలురాయిని సాధించిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దేవేంద్ర చావ్లా అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ విస్తరణ, స్థిరమైన ప్రయాణం పట్ల న్యూగో నిబద్ధతను మరింత బలోపేతం చేస్తోందన్నారు. ఇది ప్రయాణికులకు సంప్రదాయ బస్సులకు పచ్చదనంతో కూడిన, స్మార్ట్, ప్రత్యామ్నాయాన్ని అందిస్తోందని తెలిపారు.

8 నుంచి శాకంబరీ ఉత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై వేంచేసిన కనకదుర్గమ్మ దేవస్థానంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో శాకంబరీ ఉత్సవాలు–2025 బ్రోచర్ సోమవారం ఆవిష్కరించారు. జులై 8 ఆషాఢ శుద్ధ త్రయోదశి నుంచి పౌర్ణమి 10వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. దేవస్థానం ఇఒ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వి.కె.శీనానాయక్ బ్రోచర్ అవిష్కరణ చేసి తెలిపారు.

రోడ్లు అధ్వానం

ప్రజాశక్తి - మైలవరం : పదేళ్లు గడిచిన న్యాయం జరగలేదు.. అయ్యా లోకేష్ బాబు ఇప్పటికైనా కూల్చిన మా ఇంటికి నష్టపరిహారం ఇప్పించండి అంటూ వెల్వడం గ్రామానికి చెందిన చనుమోలు సత్యనారాయణ, సామ్రాజ్యం లు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ సోమవారం రహదారి పక్కన ఫ్లెక్సీ బ్యానర్ ని ఏర్పాటు చేశారు. 2016 –17 లో మైలవరం నుండి నూజివీడు వరకు రహదారి విస్తరణ జరిగింది. వెల్వడం గ్రామానికి చెందిన చరమోలు సత్య నారాయణ, సామ్రాజ్యంలకు సర్వే నంబర్ 498/1లో 80 గజాల్లోని పెంకుటిల్లును అధికారులు కూల్చివేశారు. ఒకటికి మూడింతలు నష్టపరిహారం ఇస్తామని అధికారులు తెలిపారని నేటికీ పది సంవత్సరాలు దాటిందని అధికారులు మాకు సంబంధం లేదంటూ చేతులు దులుపుకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అయ్యా లోకేష్ బాబు ఎప్పటికైనా స్పందించి కూల్చిన మా ఇంటికి నష్టపరిహారం ఇప్పించండి అంటూ ఫ్లెక్సీ బ్యానర్ను కట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. రహదారి పక్క ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పలువురిని ఆలోచింపచేస్తుంది.

మద్యం దుకాణాలపై దాడులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో మద్యం దుకాణాలపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలు రికార్డులను మద్యం నిల్వలను పరిశీలించి పలు మద్యం సీసాలను శాంపిల్‌గా సేకరించి కాకినాడ పరీక్ష కేంద్రాలకు తరలించారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డు భద్రతపై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రోడ్డుపై సురక్షిత ప్రయాణం కోసం ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ప్రత్యేక కార్యక్రమం సోమవారం నగరంలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాల విద్యార్థులు 2300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా రోడ్డు సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు రోడ్డు సేఫ్టీ పై కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.

కేశ ఖండశాల పక్కన కొండ రాళ్లు తొలగింపు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రి దిగువున గల కేశఖండనశాల సమీపంలోని కొండ చెరియల తొలగింపునకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ చర్యలు చేపట్టారు. సోమవారం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సిబ్బందితో కలిసి ఈవో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఈవో. సిబ్బంది సహాయంతో వాహనదారులకు ఇబ్బంది లేకుండా తొలగించారు.

'సంగ్వీ' స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మిచెలిన్, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన టైర్ టెక్నాలజీ దిగ్గజం, విజయవాడలోనీ శ్రీ రామ్ నగర్‌లో సంఘ్వి కార్ షాప్పేతో భాగస్వామ్యంలో తన మొదటి మిచెలిన్ టైర్స్ అండ్ సర్వీసెస్ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సంస్థ సేల్స్ మేనేజర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ ఇది కొచ్చి, బెంగళూరు నగరాలలో ఇటీవల ప్రారంభించిన స్టోర్లను అనుసరించే ముందడుగుగా నిలిచిందన్నారు. ఈ ప్రారంభంతో, దక్షిణ భారతదేశంలో మిచెలిన్ రిటైల్ ఉనికి మరింత బలోపేతం అయిందని, ప్రస్తుతం మిచెలిన్‌కు బెంగళూరు, కొచ్చి, విజయవాడలలో 15కు పైగా టచ్ పాయింట్లు ఉన్నాయని తెలిపారు. 3వేల చదరపు అడుగులకు పైగా విస్తరించి ఉన్న ఈ స్టోర్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డయాగ్నస్టిక్ టూల్స్, సమగ్ర శ్రేణి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సౌకర్యం ద్వారా వినియోగదారులు ఖచ్చితమైన టైర్ అమరిక, రోడ్ ఫోర్స్ వీల్ బ్యాలెన్సింగ్, ఆధునిక అలైన్డ్ సిస్టమ్‌లను పొందొచ్చన్నారు. వీటి ద్వారా ఈ స్టోర్ విజయవాడలోని ప్రీమియం వాహన యజమానుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.